విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

ఆదివారం 17, నవంబరు - 2024 8 పేజీలు

రూ.77000 ఎర్రచందనం స్వాధీనం..ముద్దాయిల అరెస్టు

విశాలాంధ్ర – బద్వేలు : జిల్లా ఫారెస్ట్ ఆఫీసర్ వినీత్ కుమార్ ఆదేశాల మేరకు ఎర్రసందనం అక్రమ రవాణా నివారణలో భాగంగా గద్వాల్ ఫారెస్ట్ అధికారి నయం ఆలి ఆధ్వర్యంలో గురువారం ఫారెస్ట్ రేంజ్ సిబ్బంది ముమ్మర గాలింపు చర్యలు చేపట్టారు. కడప నెల్లూరు జిల్లా సరిహద్దు ప్రాంతమైన లారీ బాట ప్రదేశంలో ఎర్రచందనం అక్రమ రవాణా జరుగుతుందని సమాచారం అందింది. ఈ మేరకు దాడులు చేయగా రవాణాకు సిద్ధంగా ఉన్న 10 ఎర్రచందనం దుంగలు, ముద్దాయిలను మోటార్ బైక్ సీజ్ చేశారు. పట్టుబడిన ఎర్ర చందనం విలువ రూ.77000 ఉంటుందని తెలిపారు. దాడుల్లో కె.వి శేషయ్య డివైఆర్ఓ ఎన్ఎస్ ఖాజావలి ఎఫ్ఎస్ఓ ఎం సువర్ణ కుమార్ ఎఫ్ బి ఓ రాజేష్ ఎఫ్బి ఓ పుష్పరాజ్ ఎఫ్ బి ఓ పాల్గొన్నారు.

యూనివర్శిటీలలో మార్పు వచ్చే వరకు పోరాటం ఆగదు

విద్యా సమస్యలపై పోరాటం చేసేది ఏఐఎస్ఎఫ్ ఒక్కటే

జిల్లా 20వ మహాసభ ర్యాలీ, బహిరంగ సభ విజయవంతం

ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వలరాజు

విశాలాంధ్ర- కడప కలెక్టరేట్ : విద్యారంగ సమస్యలపై అలుపెరుగని పోరాటం చేసేది ఒక్క ఆలిండియా స్టూడెంట్ ఫెడరేషన్ (ఏఐఎస్ఎఫ్) మాత్రమేనని 89 సంవత్సరాలుగా విద్యారంగ పరిరక్షణకు ఉద్యమంలా ముందుకెళుతుందని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వలరాజు, జిల్లా అధ్యక్షులు కె.శివశంకర్ వెల్లడించారు. శనివారం ఏఐఎస్ఎఫ్ జిల్లా 20వ మహాసభను పెద్దఎత్తున నిర్వహించారు. ముందుగా భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. కోటిరెడ్డి సర్కిల్, ఎన్టీఆర్ సర్కిల్ మీదుగా 7రోడ్ల సర్కిల్‌కు చేరింది. ర్యాలీలో పెద్ద ఎత్తున విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని మహాసభలను విజయవంతం చేశారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.శివారెడ్డి, మాజీ ఏఐఎస్ఎఫ్ నాయకులు గాలి చంద్ర సుదీర్ఘంగా విద్యా సమస్యలపై ప్రసంగించారు. అనంతరం వలరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో పాలకులు తీసుకునే నిర్ణయాల వలన విద్యార్థులు తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అసమర్థులకు అధికారాలు అప్పజెప్పి యూనివర్శిటీలను నిర్వీర్యం చేస్తున్నారని విమర్శించారు. జిల్లాలో యోగివేమన యూనివర్శిటీలో 191 అక్రమ నియామకాలు చేసినా పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. అలాగే ఆర్కిటెక్ యూనివర్శిటీలో గతంలో జరిగిన అక్రమాలపై ఏఐఎస్ఎఫ్ అలుపెరుగని పోరాటం చేస్తున్నా ప్రస్తుత పాలకులకు చీమ కుట్టినట్లు లేదని ఆయన హెచ్చరించారు. అక్రమ నియామకాలు, అక్రమ వ్యాపార సంస్థలుగా యూనివర్శిటీలు నడుస్తున్నాయన్నారు. ఇంతవరకు జిల్లాలోని రెండు యూనివర్శిటీలను ఇన్‌చార్జిలను నియమించడంతో వాటి ఆలనా, పాలనా అస్తవ్యస్తంగా

తయారై విద్యార్థులు తీవ్ర సమస్యలను ఎదుర్కొంటున్నారన్నారు. వీటిపై ప్రణాళికా బద్ధంగా ముందుకెళ్లి పోరాటం చేస్తామని ఆయన హెచ్చరించారు. జిల్లా అధ్యక్షులు కె.శివకుమార్ మాట్లాడుతూ మెడికల్ విద్యా వ్యవస్థలో పెద్ద ఎత్తున అక్రమాలు జరుగుతున్నాయని వీటిని నియంత్రించడానికి పాలకులు, అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు ఉన్నారని ఇది సరైన పద్ధతి కాదన్నారు. పులివెందుల మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ సీట్లు కేటాయించకపోవడం అన్యాయమన్నారు. రిమ్స్ మెడికల్ కళాశాలలో ఫార్మసీ విద్యలో పెద్ద ఎత్తున దోపిడీ జరుగుతున్నా అధికారులు ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో ఉన్నారని ఈ దారుణాలన్నింటిపై పెద్దఎత్తున ఉద్యమాలు చేయకతప్పదన్నారు. విద్యారంగం పరిరక్షణ కోసం సంవత్సరాలుగా పోరాడుతున్న ఏఐఎస్ఎఫ్ ఇకముందు గానీ విద్యార్థులకు అండగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. ఈ ర్యాలీ, బహిరంగ సభ కార్యక్రమంలో పెద్ద ఎత్తున విద్యార్థులు, రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

యువత ప్రతిభకు చక్కని వేదిక 'యువ ఉత్సవ్'

దేశభక్తి పెంచేందుకు ఇలాంటి కార్యక్రమాలు అవసరం

మన జిల్లా యువత జాతీయ స్థాయిలో రాణించాలి

యువతరానికి వైవీయూ ఉపకులపతి ప్రొఫెసర్ కృష్ణారెడ్డి ఉద్బోధ

ఉత్సాహంగా... ఉల్లాసంగా "యువ ఉత్సవ్"

నెహ్రూ యువ కేంద్ర కార్యక్రమాలపై వైవీయూ అధికారుల ప్రశంసలు

విశాలాంధ్ర-కడప వైవీయూ : యువ ఉత్సవ్ కార్యక్రమం నేటి యువతరానికి స్ఫూర్తిదాయకంగా ప్రతిభా పాటవాలను వెలికి తీసేలా, దేశభక్తిని పెంపొందించేందుకు ఉపయోగపడుతుందని వై. వి.యు వైస్ ఛాన్సిలర్ ఆచార్య కె. కృష్ణా రెడ్డి అన్నారు. భారత ప్రభుత్వం యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వశాఖ ,నెహ్రూ యువ కేంద్ర , కడప, యోగివేమన విశ్వవిద్యాలయం జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో జిల్లా స్థాయి "యువ ఉత్సవ్- 2024" కార్యక్రమం వై.వి.యు లోని సురభి సమావేశ మందిరంలో శనివారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన వైవియూ వీసీ మాట్లాడుతూ యువతరం సానుకూల దృక్పథంతో ఈ పోటీ ప్రపంచంలో రాణించాలన్నారు. ఈ యువ ఉత్సవ్‌లో వచ్చిన అవకాశాన్ని యువతీయువకులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఉరకలెత్తే ఉత్సాహం చూపించే యువతను చూస్తే తమ చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తుకొస్తున్నాయన్నారు. వైవీయూ రిజిస్ట్రార్ పద్మ ప్రసంగిస్తూ జీవితంలో ఎదురయ్యే గెలుపోటములను సమానంగా స్వీకరించాలని యువతకు ఉద్బోధించారు. వైఎస్ఆర్ జిల్లా యువత రాష్ట్ర, జాతీయ స్థాయిలో తమ ప్రతిభను చాటాలన్నారు. వై.వి.యు ప్రిన్సిపాల్

2

ఇజ్రాయిల్ పాలస్తీనా యుద్ధాన్ని విరమించాలి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: కడప సిటిజన్ ఫోరం ఆధ్వర్యంలో కడప జడ్పీ హాల్లో జరిగిన పాలస్తీనా సంఘీభావ సభకు ఫోరం అధ్యక్షులు డాక్టర్ రాజా వెంగళ రెడ్డి అధ్యక్షత వహించారు. ఆయన మాట్లాడుతూ ఒక సంవత్సరం పైగా ఇజ్రాయిల్ పాలిస్తీనాపై అమానుష యుద్ధం చేస్తోంది.దీన్ని హమాస్ దాడికి ప్రతిగా చేస్తున్నామని ఇజ్రాయిల్ చెప్పుకుంటోందని అన్నారు. వాస్తవానికి పాలస్తీనా దేశం చేస్తున్న డిమాండ్ దాదాపు గత మూడు దశాబ్దాలుగా నడుస్తున్న చరిత్ర. ఐక్యరాజ్యసమితి పాలిస్తీనాను గుర్తించింది వారి న్యాయమైన డిమాండ్ ను నెరవేర్చాలని ఇజ్రాయిల్‌కు ఎన్నోసార్లుచెబుతోందని అయినా వారు వినకుండా పాలస్తీనా ప్రజలపై దాడులు చేస్తూ ఆ దేశ భూభాగాన్ని అది ఆక్రమించుకుంటూ వస్తోందన్నారు. ఈ నేపథ్యంలోనే హమాస్ దాడి జరిగిందన్నారు. హమాస్ చేసింది తప్పే. ఆ తర్వాత ఇజ్రాయిల్ చేస్తున్న దాడి అమాయక ప్రజలను చంపేస్తోంది. ఇది మొత్తం ప్రపంచంలో ఉన్న మానవతా వాదులందరినీ కలవరపెడుతోంది. వారు తమ యుద్ధాన్ని విరమణ చేయాలని ఆయన కోరారు. పాలస్తీనా సంఘీభావ సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన

2

భూ కబ్జాల చరిత్ర వైఎస్ కుటుంబ సభ్యులదే

కబ్జాదారులందరూ అవినాష్‌రెడ్డి అనుచరులే

ఒక్క తొండూరు మండలంలోనే రెండొందల ఎకరాల దోపిడీ

అవినాష్‌రెడ్డిపై విరుచుకుపడిన బిటెక్ రవి

విశాలాంధ్ర–పులివెందుల: కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డిపై విరుచుకుపడ్డారు..భూ కబ్జాల చరిత్ర వైఎస్ కుటుంబ సభ్యులదే.. కబ్జాదారులందరూ కూడా అవినాష్‌రెడ్డి అనుచరులే.. ఒక్క తొండూరు మండలంలోనే సుమారు రెండొందల ఎకరాల దోపిడీ జరిగిందని టిడిపి పులివెందుల అసెంబ్లీ ఇన్‌చార్జి బిటెక్ రవి ఆరోపించారు. స్థానిక టిడిపి కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ భూమిని యాభై వేల రూపాయలు రేటు కట్టి కొనుగోలు చేసినట్లు రిజిస్ట్రేషన్ చేశారని అన్నారు.దీని పైన విచారణ జరిగితే ఎమ్మార్వోలు రిజిస్టర్లు ఇంటికి వెళ్లడం ఖాయమన్నారు. వైయస్ అవినాష్ రెడ్డి పిఎ అంబాకపల్లి గ్రామంలో అటవి శాఖ భూమిని ఆక్రమించి సాగు చేసుకుంటురన్నారని ఆరోపించారు. వైయస్ అవినాష్ రెడ్డి ఆయన వెనకేసుకొస్తున్న వాళ్ళందరూ భూ ఆక్రమణలకు పాల్పడ్డారన్నారు. దేవిరెడ్డి శంకర్ రెడ్డి దొడ్ల వాగు గ్రామంలో 30 ఎకరాల భూమిని ఆక్రమించారన్నారని తెలిపారు. పులివెందుల మున్సిపల్ చైర్మన్ డికెటి భూములు ఆక్రమించారని ఆ భూమి తనది కాదంటే తాము నిరుపేదలకు ఆ భూములు పంచుతామన్నారు..వైసీపీ ప్రభుత్వంలో ఎవరైనా భూ ఆక్రమణలు చేసి ఉంటే పులివెందుల ఆర్డీవో కు డిఎస్పీకి తనకు ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటామన్నారు. విలేకరుల సమావేశంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

ఆక్రమించినట్లు రుజువు చేస్తే రాజీనామా..వరప్రసాద్ సవాల్

తాను కానీ తన సోదరుడుకానీ భూములను ఆక్రమించినట్లు రుజువు చేస్తే చైర్మన్ పదవికి రాజీనామా చేస్తానని టిడిపి ఇన్‌చార్జి బిటెక్ రవికి వరప్రసాద్ సవాల్ విసిరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక టిడిపి కార్యాలయంలో కదిరి వెళ్లే మార్గంలోకానీ లేదా ఇతరత్రా సోదరుడు రమణ కలిసి 16 ఎకరాల భూమి ఉన్నట్లు బిటెక్ రవి నిరూపించగరా మరెక్కడైనా జానెడు

2

యువత ప్రతిభకు చక్కని వేదిక 'యువ ఉత్సవ్'

(మొదటి పేజీ తరువాయి)

రఘునాథ రెడ్డి మాట్లాడుతూ స్వామి వివేకానంద స్ఫూర్తితో యువత తాము అనుకున్న లక్ష్యాలను సాధించాలని హితవు పలికారు. ప్రతి సమస్యను అవకాశంగా భావించి, ప్రతి ఓటమిని అనుభవంగా మార్చుకుంటూ ముందుకు వెళితే విజయం నీదేనన్నారు. కొత్త ఆలోచనలు పారిశ్రామిక వేత్తలుగా ఎదగడానికి దోహదపడుతుందన్నారు. నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువ అధికారి కె. మణికంఠ మాట్లాడుతూ యువ ఉత్సవ్‌లో భాగంగా ఇండియా ఏ2047 నాటికీ దేశం ప్రపంచానికి దిక్సూచి లా ఉండాలన్నారు. అందుకు ఇలాంటి కార్యక్రమాలు మరింత దోహదపడతాయన్నారు.అనంతరం కల్చరల్ కో ఆర్డినేటర్ విజయ భారతి మాట్లాడుతూ ప్రజలలో మన దేశం విభిన్న ఆధ్యాత్మిక, సాంస్కృతిక వారసత్వం గురించి ప్రశంసలను సృష్టించడం చేయవచ్చని తెలిపారు. శక్తిసామర్థ్యాలను వెలికి తీసేందుకు ఈ వేదికలు ఉపయోగపడతాయన్నారు. ఎన్.ఎస్.ఎస్ కోఆర్డినేటర్ వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ భారతదేశం ఇటీవల సంవత్సరాలలో వివిధ రంగాలలో సాధించిన ముఖ్యమైన పురోగతిని ప్రదర్శించడానికి యువ ఉత్సవాలు లాంటి కార్యక్రమాలు చక్కని వేదిక అన్నారు. నెహ్రూ యువ కేంద్రం "ఈ యువ ఉత్సవ్" లో ప్రతిభావంతులైన యువత విస్తృత స్థాయిలో నిమగ్నమై ఉన్నారని నిర్ధారించడానికి, పెయింటింగ్ లో 60 మంది, పద్య పోటీలలో 230 మంది, ప్రసంగాలకు 64 మంది, ఫోటోగ్రఫీ కు 70 మంది, జానపద/సాంప్రదాయ కళలు 15 టీంలూ పాల్గొన్నందుకు సంతోషకరమన్నారు. అలాగే యూత్ క్లబ్ సభ్యుల కోసం ఫోరమ్ వంటి ప్రతిభను చేర్చడానికి ఈ కార్యక్రమంలో భాగంగా చేయటం పట్ల హర్షం వ్యక్తంచేశారు. స్టెప్ మేనేజర్ సుబ్బరాయుడు, సాధన విద్యాసంస్థల కరస్పాండెంట్ బి.వి రెడ్డి, సిబిఐటి ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ నాగార్జున ప్రసంగించి యువతలో ఉత్తేజాన్ని నింపారు. మన జిల్లా యువతీ యువకులు అత్యద్భుత ప్రతిభను ప్రదర్శించి జాతీయస్థాయిలో రాణించాలని వారు ఆకాంక్షించారు. యువ ఉత్సవంలో భాగంగా మిల్లెట్స్, ఇతర స్టాళ్లను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, జిల్లా నలుమూలల నుంచి వచ్చిన యువత, వైవియూ విద్యార్థులు అధ్యాపకులు పాల్గొన్నారు.

భూ కబ్జాల చరిత్ర వైఎస్ కుటుంబ సభ్యులదే

(మొదటి పేజీ తరువాయి)

భూమిని ఆక్రమించినట్లు రుజువు చేయాలని డిమాండ్ చేశారు. తాను భూమి ఆక్రమించినట్లు సాక్ష్యాధారాలతో నిరూపిస్తే పదవికి రాజీనామా చేయడమే కాకుండా రాజకీయాలకు దూరంగా ఉంటానని తెలిపారు. నా సవాల్‌ను స్వీకరించాలని బిటెక్ రవికి సూచించారు.

ఇజ్రాయిల్ పాలస్తీనా యుద్ధాన్ని విరమించాలి

(మొదటి పేజీ తరువాయి)

వీక్షణం పత్రిక ఎడిటర్ ఎన్ వేణుగోపాల్ మాట్లాడుతూ పాలస్తీనా గాజా ప్రాంతంలో నరమేధం జరుగుతోందన్నారు. ఇప్పటివరకు 43 వేల మందిని చంపబడ్డారు. అందులో 17,000 మంది పసిపిల్లలే ఉన్నారన్నారు. లక్షల ఇల్లు నేలకూలడంతో వేలకోట్ల రూపాయల ఆస్తి నష్టం జరిగిందన్నారు. ఇజ్రాయిల్ ఈ యుద్ధాన్ని వెంటనే విరమించుకోవాలని ఆయన కోరారు. చాలామంది దీన్ని ఇజ్రాయిల్ అరబ్బుల సమస్యగా,ఇజ్రాయెల్ పాలస్తీనా సమస్యగా, ఇజ్రాయిల్ గాజా మీద దాడి చేస్తున్న సమస్యగా ,దీనిని మతయుద్ధంగా చూస్తున్నారని అన్నారు.సిపిఎం పార్టీ నాయకులు చంద్రశేఖర్ మాట్లాడుతూ ఇజ్రాయిల్ పాలసీనపై చేస్తున్న యుద్ధం ఈనాడు ప్రపంచ శాంతికాముకులందరూ ఖండిస్తున్నారని సిపిఎం పార్టీ పాలిస్తీనాకు పూర్తి మద్దతు ఇస్తోందని అన్నారు. ఇజ్రాయిల్ కు అండగా అమెరికా నిలబడటం వల్లనే ఈరోజు అది బరితెగించి యుద్ధాలు చేస్తోందని వారు టెక్నాలజీని ఉపయోగించి ఇతర దేశాల పైన పెత్తనం సాగిస్తోందని దీన్ని అందరూ ఖండించాలని అన్నారు. సిపిఐ నాయకులు చంద్ర మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలు పాలిస్తీనాకు మద్దతిస్తున్నాయి. కానీ యుద్ధం మాత్రం ఆగడం లేదు కారణం దీనికి అంతటికి అమెరికాయే. అమెరికా ఇప్పుడు సంక్షోభం లోకిపోతూ ఉందని అందువల్ల వారు ఆ యుద్ధానికి మద్దతు ఇక ఆపేస్తే యుద్ధం ఆగిపోవచ్చు. కానీ పాలస్తీనా సమస్య మాత్రం పరిష్కారం కాకుండా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలోసిఐటియు అధ్యక్షులు కామనురు శ్రీనివాసులు రెడ్డి, సాహితీ స్రవంతి నాయకులు పిల్లా కుమారస్వామి, కడప సిటిజన్ ఫోరం అధ్యక్షులు డాక్టర్ ఓబుల్ రెడ్డి, రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ నాయకులు రవిశంకర్ రెడ్డి మగ్బుల్ భాష మడకలం ప్రసాద్ అహమ్మద్ బాబు బాయ్, ఇషాక్ అలీ, బుద్ధిష్ట్ కల్చరల్ సొసైటీ నాయకులు డా. భాస్కర్, ఎస్ ఎఫ్ ఐ ఎస్ ఎఫ్ ఐ విద్యార్థి సంఘాల నాయకులు, పెన్షనర్ల సంఘం నాయకులు రామకృష్ణారెడ్డి, ,సిపిఎం కడప పట్టణ నాయకులు రామ్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లె : మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నేడు మెగా ఉచిత వైద్య శిబిరం నలంద స్కూల్‌లో నిర్వహిస్తున్నట్లు మానవతా చైర్మన్ ఏ.ఎస్ బాలసుబ్రమణ్యం,మానవతా కేంద్ర కమిటీ సభ్యులు వై.ప్రసాద్ యాదవ్, కన్వీనర్ యన్ శంకర్ రెడ్డి మానవతా మండల అధ్యక్షుడు డాక్టర్ షఫీ నాయక్, జిల్లా కమిటీ నాయకులు ఏ. శివయ్య, రామచంద్ర లు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెంకటేశ్వర మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ రాయచోటి, ధన్వి నారాయణ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ కోనంపేట వారి సౌజన్యంతో నిర్వహిస్తామన్నారు.

ఆధార్ కేంద్రాలను సద్వినియోగం చేసుకోండి :ఎంపీడీవో వెంకటరమణ

విశాలాంధ్ర- యర్రగుంట్ల : మండల పరిధిలో ఈ నెల 3వ వారం, 4వ వారం ఆధార్ కేంద్రాలను నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో వెంకట రమణ తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నూతన ఆధార్ నమోదు, వాటి అప్‌డేట్ కొరకు క్యాంపులు నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు. సమీపంలోని కేంద్రాలలో తమ ఆధార్‌కార్డు సమస్యలను పరిష్కరించుకోవాలని ఆయన సూచించారు.

ఉప్పరపల్లి గ్రామంలో ఘనంగా అయ్యప్ప స్వాముల పడిపూజ

విశాలాంధ్ర- సిద్ధవటం : మండలంలోని ఉప్పరపల్లి గ్రామం భద్రావతి బావ నారాయణస్వామి ఆలయంలో అయ్యప్ప స్వాముల పడిపూజ సందర్భంగా గణపతి పూజ లక్ష అర్చన,పంచామృత విశేషాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గురుస్వామి శ్రీరామదాసు శనివారం మాట్లాడుతూ అయ్యప్ప స్వాముల గ్రామోత్సవం సందర్భంగా పడిపూజ కార్యక్రమాలు నిర్వహించామని రాత్రికి అయ్యప్ప స్వామి బ్రహ్మోత్సవం జరుగుతుందని వచ్చిన భక్తులకు అన్నప్రసాదాలు కార్యక్రమం ఏర్పాటు చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు చలపతి, భీమిశెట్టి శివరామయ్య, జున్నాదుల మురళి అయ్యప్ప స్వాములు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

క్యాన్సర్ అవగాహనపై ఇంటింటి సర్వే

విశాలాంధ్ర- సిద్ధవటం : మండలంలోని భాకరాపేట గ్రామంలో క్యాన్సర్ అవగాహనపై ఇంటింటి సర్వే నిర్వహించారు. నోటి క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్ వంటి లక్షణాలపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్త్ సూపర్వైజర్ రమణయ్య శనివారం మాట్లాడుతూ మాధవరం పీహెచ్ వైద్యాధికారి డాక్టర్ శివకుమార్ ఆధ్వర్యంలో14 తేదీ నుండి అన్ని గ్రామాల్లో క్యాన్సర్ ఎన్ ఈ డి 3:-0 సర్వే కార్యక్రమం నిర్వహిస్తున్నామని గుట్కా, పొగాకు వంటి కార్యక్రమాలకు దూరంగా ఉండాలని క్యాన్సర్ లక్షణాలు గుర్తించడానికి ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ నర్స్ శారదామని, ఆరోగ్య కార్యకర్త భార్గవి, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

సుగవాసికి శివపార్వతుల కళ్యాణ ఆహ్వానిక పత్రిక అందజేత

విశాలాంధ్ర- సిద్ధవటం : మండలంలోని నిత్య పూజేశ్వర కోనలో కార్తిక మూడవ సోమవారం శివపార్వతుల కళ్యాణ మహోత్సవానికి ముఖ్య అతిథిగా రాజంపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ సుగవాసి బాలసుబ్రమణ్యం కు కళ్యాణ మహోత్సవ ఆహ్వాన పత్రిక అందించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నేత సుబ్బారెడ్డి శనివారం మాట్లాడుతూ కార్తీక మాసం సందర్భంగా సోమవారం శివపార్వతుల కళ్యాణానికి నియోజకవర్గ ఇన్చార్జ్ సుగవాసి బాలసుబ్రమణ్యం కు ఆహ్వాన పత్రిక అందించామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కార్యదర్శి నాగ ముని రెడ్డి పాల్గొన్నారు.

అక్రమ మద్యం పట్టివేత

విశాలాంధ్ర- సిద్ధవటం : మండలంలోని, వంతాటిపల్లి గ్రామానికి చెందిన వ్యక్తి అక్రమ మద్యం విక్రయిస్తున్నట్లు సమాచారం రావడంతో ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకొని మద్యం బాటిల్స్ స్వాధీనం స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ శనివారం మాట్లాడుతూ అక్రమ మద్యం జోరుగా విక్రయిస్తున్నట్లు మాకు రాబడిన సమాచారం మేరకు దాడులు నిర్వహించి వంతాటిపల్లి గ్రామ సమీపన అక్రమ మద్యం విక్రయిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసి 10 లిక్కర్ బాటిల్స్ స్వాధీనం చేసుకున్నామని బద్వేల్ కోర్టుకు హాజరు పరిచామని అన్నారు. ఈ కార్యక్రమంలో కడప ఎక్సైజ్ స్క్వాడ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ విశ్వనాథ్ రెడ్డి, ఎస్సై, అమీర్ ఖాన్ భాష సిబ్బంది పాల్గొన్నారు.

మాధురి పాఠశాలను తనిఖీ చేసిన డిఇఓ సుబ్రహ్మణ్యం

విశాలాంధ్ర-సుండుపల్లె : మండల కేంద్రంలోని మాధురి ఇంగ్లీష్ మీడియం పాఠశాలను శనివారం జిల్లా విద్యాశాఖ అధికారి సుబ్రహ్మణ్యం తనిఖీ చేశారు, మాధురి పాఠశాలలో ఎనిమిదో తరగతి వరకు ఉన్న విద్యాబోధన వచ్చే విద్యా సంవత్సరం నుండి 9వ తరగతి వరకు పెంచేందుకు విద్యార్థిని విద్యార్థులకు కావాల్సిన అన్ని మౌలిక వసతులు కల్పించాలని పాఠశాల వ్యవస్థాపకుడు డాక్టర్ సుధాకర్ కు వివరించారు, అనంతరం పాఠశాల తరగతి గదులను,ఆట స్థలాన్ని, మరుగుదొడ్లను, పాఠశాలలోని మౌలిక వసతులను పరిశీలించారు. ఈకార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు వెంకటేష్ నాయక్, రవీంద్రనాయక్, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మదనపల్లె పురపాలక సంఘము

ఈ-ప్రొక్యూర్మెటు టెండరు నోటీసు

ఆర్.ఓ.సి. నెం. 1394/MGF/E1/2020 తేది:16.11.2024

మదనపల్లె పురపాలక సంఘము నందు క్రింద తెలిపిన పనులకు గాను ఈ-ప్రొక్యూర్మెంటు ద్వారా టెండర్లు ఆహ్వానించడమైనది.

వ.నెం.	నిధులు	టెండరు ఐ.డి.లు	పనుల సంఖ్య	పని అంచనాల మొత్తము (ECV)
1.	పురపాలక సాధారణ నిధులు	763633,764520,764512,764640, 764791,764876,764879,765027, 765245,765271,765272,765274, 765276,765278,765280,765282, 765303 & 765321.	18	రూ. 62.30 లక్షలు
2.		765431 & 765451	2	రూ. 7.64 లక్షలు

పై పనులకు సంబంధించిన పూర్తి వివరముల కొరకు వారి నందు చూడవలెను మరియు ఆఫీసు పనివేళలందు సంబంధిత అధికారులను సంప్రదించగలరు.

వరుస నెం. 1

బిడ్ డాక్యుమెంటు డౌన్‌లోడ్ చేసుకొనుటకు మొదలు తేది : 13.11.2024 : 11.00 AM
బిడ్ డాక్యుమెంటు డౌన్‌లోడ్ చేసుకొనుటకు చివరి తేది : 30.11.2024 : 11.00 AM
బిడ్ డాక్యుమెంటు స్వీకరించుటకు చివరి తేది : 30.11.2024 : 11.15 AM

వరుస నెం. 2

బిడ్ డాక్యుమెంటు డౌన్‌లోడ్ చేసుకొనుటకు మొదలు తేది : 16.11.2024 : 11.00 AM
బిడ్ డాక్యుమెంటు డౌన్‌లోడ్ చేసుకొనుటకు చివరి తేది : 19.11.2024 : 04.00 PM
బిడ్ డాక్యుమెంటు స్వీకరించుటకు చివరి తేది : 19.11.2024 : 04.15 PM

షరతులు: ఏ కారణము తెలుపకుండా టెండరును పాక్షికముగా కాని, పూర్తిగా కాని రద్దుపరచుటకు/ నిరాకరించుటకు కమిషనరు వారికి పూర్తి అధికారములు కలవు.

సం/- కె.ప్రమీల,
కమిషనరు,
మదనపల్లె పురపాలక సంఘము.

సభ్యత్వ నమోదుతో టిడిపిని మరింత బలోపేతం చేద్దాం

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం రెండు కళ్లుగా భావించి అహర్నిశలు శ్రమిస్తున్న టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషిని గుర్తించి అంచనాలకు మించి టిడిపి సభ్యత్వ నమోదుతో పార్టీని బలోపేతం చేద్దామని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపిటిసి ఇంఛార్జి బత్తిన ఆనంద్ యాదవ్ పిలుపునిచ్చారు. తెలుగుదేశంపార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ ఎమ్మెల్సీ బత్యాల చంగల్ రాయులు ఆధ్వర్యంలో రైల్వేస్టేషన్ రోడ్డు, కృష్ణానగర్ లో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. సంగరాజు జయరామరాజు, సతీమణి సుబ్బరత్నమ్మ, తనయులు చంద్రరాజు, హెసూరు రమణ, సతీమణి మంజుల తనయులు తేజ తదితరుల ఇండ్ల వద్దకు ఆనంద్ యాదవ్, మణిదీప్తికుమార్ వెళ్లి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రూ.100 టీడీపీ సభ్యత్వం తీసుకున్న వారికి అనేక ప్రయోజనాలు ఉన్నాయన్నారు.

ఏఐఎస్ఎఫ్ 49వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

గోడపత్రికలను ఆవిష్కరించిన ఎంఈఓ-2, ఎస్టీయూ,ఏఐఎస్ఎఫ్ నేతలు

విశాలాంధ్ర-మదనపల్లె: విజయనగరంలో నవంబర్ 27 నుంచి 30వ తేదీ జరిగే ఏఐఎస్ఎఫ్ 49వ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలని ఎంఈఓ-2 రాజ గోపాల్, ఎస్టీయూ రాష్ట్ర కార్యదర్శి ఆర్వీ రమణ, ఎస్టీయూ అన్నమయ్య జిల్లా కార్యదర్శి మధులు తెలిపారు. శనివారం మదనపల్లి పట్టణ కేంద్రంలో మహాసభల గోడ పత్రికలు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని, బ్రిటిష్ పాలకులను ఈ దేశం నుంచి తరిమి కొట్టాలని లక్ష్యంతో, స్వాతంత్ర సంగ్రామ పోరాటంలో పాల్గొన్న ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ 49వ రాష్ట్ర మహాసభలకు విజయనగరం వేదిక కానుందని తెలిపారు. విద్య ప్రైవేటీకరణ కార్పొరేటీకరణ కాషాయకరణకు వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థి లోకం అంతా ఏకం కావాలన్నారు. అదేవిధంగా అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా ఉన్న విద్యార్థులందరూ వేలాది మంది కదిలి వచ్చి ఈ యొక్క మహాసభలను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అవలంబిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎండగడుతూ విద్యారంగ సమస్యలు పరిష్కారానికి శ్రీకారం చుట్టాలని తెలిపారు. ప్రభుత్వ విద్యను పూర్తిగా కాషాయీకరణ చేసే పద్ధతులలో జాతీయ నూతన విద్యా విధానం వల్ల ఇప్పటికే రాష్ట్రంలో చాలా విద్యాసంస్థలు మూతబడడం కూడా జరిగిందని తక్షణమే జాతీయ నూతన విద్యా విధానం రద్దు చేయాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ప్రభుత్వ హాస్టల్ విద్యార్థులకు మెస్ చార్జీలు కాస్మోటిక్ చార్జీలు విడుదల చేయాలని వారు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ మండల అధ్యక్షులు చంద్రశేఖర్, నాయకులు చలపతి ,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ యం సుబ్బారెడ్డి , పిఈటీ దేవకీ ఏఐఎస్ఎఫ్ గర్ల్స్ కన్వీనర్ భవిత, కో కన్వీనర్ గంగరాని, నియోజకవర్గ సహాయ కార్యదర్శి నవీన్ కుమార్, నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు రెడ్డి నవదీప్, ఏఐఎస్ఎఫ్ నాయకులు, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

డీజిల్ లోకో షెడ్, దక్షిణ మధ్య రైల్వే గుత్తిని సందర్శించిన మిట్స్ విద్యార్థులు

విశాలాంధ్ర-మదనపల్లె: మిట్స్ కళాశాలలోని బి.టెక్ మెకానికల్ ఇంజనీరింగ్ మూడవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు ఇండస్ట్రియల్ విసిట్‌లో భాగంగా డీజిల్ లోకో షెడ్, దక్షిణ మధ్య రైల్వే గుత్తిని సందర్శించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువ రాజ్ అన్నారు. అనంతపూర్ జిల్లాలోని ఈ షెడ్ 200 కంటే ఎక్కువ లోకోలను నిర్వ హించే అతిపెద్ద లోకో షెడ్‌లలో ఒకటి అన్నారు. ఇది విస్తృత డీజిల్ మంచి ఇంజన్ లోకోస్‌లో సాధారణ నిర్వహణను నిర్వహిస్తుందన్నారు. రైలులోని ఎలక్ట్రిక్, డిజిల్ ఇంజన్ల విభాగాలను, వాటి పని విధానాన్ని విద్యార్థులకు వివరించారు.అక్కడ పనిచేస్తున్న జూని యర్ ఇంజనీర్ పుష్ప రాజు, రామకృష్ణలు రైల్వేలో మెకానికల్ విద్యార్థులకు గల వివిధ ఉద్యోగ అవకాశాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులకు మెకానికల్ రంగంలో ఎన్నో కోర్ ఉద్యోగాలు కల్పనకి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు ముందున్నాయని నూతన టెక్నాలజీ పై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మిట్స్ అధ్యాపకులు రాఘవేంద్ర, రాజేష్ పాల్గొన్నారు.

హసనపురంలో టిడిపి సభ్యత్వ నమోదు

విశాలాంధ్ర- రామాపురం :రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆయన సోదరుడు లక్ష్మీ ప్రసాద్ రెడ్డి సూచనల మేరకు రామాపురం మండలం హసనాపురం గ్రామం చీకటి వాండ్ల పల్లె శనివారం టీడీపీ నాయకుడు పప్పిరెడ్డి హరినాద్ రెడ్డి ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో ఇరుగులు రెడ్డి. బాలగంగాధర్ రెడ్డి. పక్కీర్ రెడ్డి. పెంచల్ రెడ్డి. యోగాంజనేయులు రెడ్డి. రమేష్. వీరాంజనేయులు. చిన్నరామయ్య. ఇరగయ్య. నాగరాజా. వెంకటేష్. వారితో కలిసి రామాపురం ఐటీడీపీ జనరల్ సెక్రెటరీ గణేష్ ఐటిడిపి ఛాంపియన్ నాగభూషణ్ రెడ్డి. తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాస రచన పోటీలు

విశాలాంధ్ర-గాలివీడు: మండల కేంద్రంలోని గాలివీడు శాఖ గ్రంథాలయం ఆధ్వర్యంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థిని,విద్యార్థులకు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాలలో లైబ్రేరియన్ రామ చంద్ర నాయక్ ఆధ్వర్యంలో వ్యాస రచన పోటీలను నిర్వహించారు.ఈ పోటీల్లో 160 మంది విద్యార్థులు పాల్గొన్నట్లు తెలిపారు.ఈ విద్యార్థులకు మొదటి మూడు స్థానాల్లో నిలిచిన వారికి బహుమతులు అందజేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు దుర్గేశ్వర రాజు,ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రంథాలయ ఉద్యమకారులకు ఘన నివాళులు

విశాలాంధ్ర - ఖాజీపేట : మండల కేంద్రంలోని గ్రంథాలయంలో శనివారం గ్రంథాలయ ఉద్యమకారులకు ఘనంగా నివాళులు అర్పించారు. ఖాజీపేట శాఖా గ్రంథాలయంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా గ్రంథాలయ ఉద్యమకారులైన అయ్యంకి వెంకటరమణయ్య, గాడిచర్ల సర్వోత్తమరావు, ఎస్ ఆర్. రంగనాథన్ చిత్రపటాలకు పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు. అనంతరం గ్రంథాలయ అధికారి కె హరికృష్ణ మాట్లాడుతూ రాజుల కాలం నుంచి బ్రిటిష్ వారి పరిపాలన కాలం వరకు గ్రంథాలయాలు కేవలం వారి కోసమే పనిచేశాయన్నారు.గ్రంథాలయాలు ప్రజల కోసం అందుబాటులో ఉండాలని గాడిచర్ల సర్వోత్తమరావు, డాక్టర్ ఎస్.ఆర్. రంగనాథన్, అయ్యంకి వెంకటరమణయ్య, పాతూరి నాగభూషణం తదితర ఉద్యమకారులు చేసిన కృషి ఫలితముగా నేడు ప్రతి గ్రామానికి గ్రంథాలయాలు వెలిశాయన్నారు.ఈ కార్యక్రమంలో పాఠకులు జి మల్లా రెడ్డి,వై జగన్నాథ రెడ్డి,పి.వి చలపతి, ఎం.కృష్ణయ్య, ఎ.చెన్నా రెడ్డి పాల్గొన్నారు.

జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జాబ్ మేళా

విశాలాంధ్ర - జమ్మలమడుగు : జిల్లా నైపుణ్యా భివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 18వ తేది ఉదయం 9 గంటలకు జమ్మలమడుగు నగరంలోని న్యాకు (నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్) నందు ప్రముఖ కంపెనీల ఆధ్వర్యంలో జాబ్మేళా నిర్వహించనున్నట్లు జిల్లా అధికారి వినీల్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. టెన్త్, ఇంటర్, డిగ్రీ, పీజీ ఉత్తీర్ణులై 18-30 ఏళ్లలోపు కలిగిన వారు అర్హులని పేర్కొన్నారు. హోదాను బట్టి వేతనం ఉంటుందని వివరించారు. అభ్యర్థులు తమ విద్యార్హతల ధృవపత్రాలు, ఫోటోలతో రావాలని తెలి పారు. ఆసక్తిగల వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. మరింత సమాచారం కోరకు 9493903896ను సంప్రదించాలన్నారు.

హిందూ ముస్లిం ఐక్యతకు ప్రతీకగా షంషేర్ అల్పాహారం

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆలయంలో కుల,మతం తారతమ్యం లేకుండా భావించి టోల్ గేట్ సమీపంలోని చేపల మార్కెట్ పక్కన బిరియాని హెటల్ అధినేత షంషేర్ బాష శ్రీభుజంగేశ్వరస్వామి ఆలయంలో భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేసి మానవత్వం చాటుకున్నారు. షంషేర్ భాష హిందూ, ముస్లిం ఐక్యతకు ప్రతీకగా, పలువురికి ఆదర్శంగా నిలిచారు. అల్పాహారం కోసం భక్తులు, జనం ఎగబడ్డారు. వారిని అదుపు చేయడం సాధ్యం కాలేదు. షంషేర్ బాషను పలువురు అభినందించారు.

మండల అభివృద్ధిపై చర్చ : ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి

విశాలాంధ్ర-పెద్దమండ్యం : వైసీపీ ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకానాథ్‌రెడ్డి శనివారం పెద్ద మండ్యం మండల పర్యటనలో భాగంగా ఆకస్మికంగా ఎంపీడీవో ఆఫీసులో పర్యటించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, అధికారులతో మండల అభివృద్ధిపై చర్చించారు. మండల పరిధిలోని చెరువు కిందపల్లిలో షుగర్ వ్యాధితో బాధపడుతు అనారోగ్యంగా ఉన్న మల్లయ్యకు రూ.25 వేలు ఆర్థిక సహాయం అందించారు. వైద్య ఖర్చులు కూడా భరిస్తానని మాటిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ముఖ్య వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

ముక్కా వరలక్ష్మికి పోలీసులు జన్మదిన శుభాకాంక్షలు

విశాలాంధ్ర - రైల్వే కోడూరు : అన్నమయ్య జిల్లా అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మెన్ తెలుగుదేశంపార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కారూపానందరెడ్డి సతీమణి తెలుగు మహిళా నాయకురాలు ముక్కా వరలక్ష్మి జన్మదిన వేడుకల సందర్భంగా రైల్వేకోడూరు పోలీస్ సబ్ డివిజన్ రూరల్ సిఐ పసుపుల వెంకటేశ్వర్లు, ఓబులవారిపల్లి ఎస్ఐ ఎం. మహేష్ నాయుడు విలువైన బహుమతి అందజేసి హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా సిఐ,ఎస్ఐ మాట్లాడుతూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, అష్టైశ్వర్యాలతో కొనసాగాలన్నారు.ఈకార్యక్రమంలో కానిస్టేబుల్ సుమన్,తోటి కానిస్టేబుల్స్ తదితరులు పాల్గొని వరలక్ష్మి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

వ్యాసరచన పోటీలు విద్యార్థుల నైపుణ్యాన్ని పెంపొందిస్తాయి

విశాలాంధ్ర- రామాపురం : వ్యాసరచన వకృతపు పోటీలు నిర్వహించడం వల్ల విద్యార్థుల్లో మేధాశక్తి పెంపొందడమే కాకుండా వారి విజ్ఞానం పెంపొందించుకోవచ్చునని జిల్లా గ్రంథాలయ సంస్థ జిల్లా కార్యదర్శి అమీరుద్దీన్ అన్నారు. మండల కేంద్రమైన రామాపురం శాఖ గ్రంథాలయం పరిధిలో విద్యార్థులకు ఏర్పాటు చేసిన వ్యాసరచన పోటీలను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ గతంలో సెల్ఫోన్లో రాణి సమయంలో గ్రంథాలయాలను విరివిగా ఉపయోగించుకొని ఉన్నత పదవులు పొందాలని ప్రస్తుతం గ్రంథాలయాల్లో విద్యార్థులకు పనికివచ్చే అన్ని విధాలైన పుస్తకాలు అందుబాటులో ఉంటాయన్నారు. ప్రతి విద్యార్థి పాఠ్య పుస్తకాలే కాకుండా విజ్ఞానాన్ని పెంపొందించుకొనే పుస్తకాలను చదవాలని సూచించారు ఈ కార్యక్రమంలో స్థానిక గ్రంథాలయ అధికారి సూర్యనారాయణ రెడ్డి స్థానిక వెంకటేశ్వర హైస్కూల్ కరస్పాండెంట్ చంద్రశేఖర్ రెడ్డి రాజశేఖర్ వెంకటకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ కార్యకర్తకు ఆర్థికసాయం

విశాలాంధ్ర-పెద్దమండ్యం : మండలంలో శనివారం కార్యక్రమంలో భాగంగా వైఎస్ఆర్సీపీ ఎమ్ఎల్ఏ పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి ఎంపిడీఓ ఆఫీసులో మండల అభివృద్ధి గురించిన విషయాలను మండల ఎంపిడీఓ శ్రీధర్, అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే మండలంలో జరగావల్సిన కార్యక్రమాలను గురించి విచారణ చేసారు. అలాగే చెరువు కిందపల్లి సుగర్ వ్యాధితో బాధ పడుతూ అనారోగ్యంగా ఉన్న మల్లయ్యకు ఆర్థిక సాయం రూ. 25000 ఆర్థిక సాయం చేశారు. వైద్య ఖర్చులు కూడ బరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్య క్రమంలో ఎంపిపి పుర్ణచంద్రిక జటీపీ టీసీ పీరమ్మ సర్పంచ్ బయ్యారెడ్డి విశ్వనాథ రెడ్డి కార్య కర్తలు ప్రజలు అధికారులు పాల్గొన్నారు.

రక్తనిర్ధారణ పరీక్షలు

విశాలాంధ్ర-పెద్దమండ్యం:ప్రభుత్వ జూనియర్ కళాశాల కలిచర్లలో ఎన్.ఎస్.ఎస్ ఆధ్వర్యంలో రక్త గ్రూప్ నిర్ధారణ హిమోగ్లోబిన్ పరీక్ష ప్రిన్సిపాల్ ఎన్. అమరేంద్ర, ఎన్. ఎస్ఎస్‌పి.ఓ.ఎస్. వెంకటనరసయ్యలు నిర్వహించారు. ప్రిన్సిపాల్ ఎన్. అమరేంద్ర మాట్లాడుతూ రక్త పరీక్ష గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు ఏ.రవీంద్ర,వినాయకరెడ్డి, ముస్తఫా, శ్రీను, దావీదు, చిన్న, పెద్దమండ్యం శ్రీవిద్య తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలాలు ఆక్రమిస్తే చర్యలు తప్పవు :ఆర్డీవో చంద్ర మోహన్

విశాలాంధ్ర - బ్రహ్మంగారిమఠం : మండలంలోని ప్రభుత్వ స్థలాలను ఆక్రమించిన ఎంతటి వారిపైన చర్యలు తప్పవని బద్వేల్ ఆర్డిఓ చంద్రమోహన్ పేర్కొన్నారు శుక్రవారం బ్రహ్మంగారిమఠం మండల కేంద్రం పరిధిలో ఉన్న, అమ్మవారిశాల సమీపంలో 444, బి సర్వే నెంబర్లు కొంత ప్రభుత్వ స్థలం ఉందని గ్రామస్తులు స్థలం పట్టా భూమిని సుంకు సురేష్ మధ్య జరుగుతున్న భూమి విభేదాలు తోకోర్టును ఆశ్రయించిన ఇరు వర్గాల మధ్య జరుగుతున్న భూ సమస్యను పరిశీలించేందుకు బద్వేల్ ఆర్డిఓ స్థానిక, తాహశీల్దార్, దామోదర్ రెడ్డి ఆర్ఎంబి ,ఏఈ, సునీల్ కుమార్ కలిసి స్థలాలు పరిశీలించారు. రికార్డు పరంగా వెళ్తామని నిర్ణయాలు తీసుకుంటామని గ్రామస్తులు పిటిషన్ దారులకు ఇరు వర్గాలకు న్యాయం జరిగే విధంగా చూస్తామని వారికి హామీ ఇచ్చారు. అనంతరం శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామిని దర్శించుకున్నారు. వారికి ఆలయ మర్యాదలతో ప్రత్యేక స్వాగతం పలికి బ్రహ్మంగారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో, మండల సర్వే దేవ, సచివాలయం సర్వే, సిబ్బంది ప్రజలు గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

ఎంప్లాయిస్ యూనియన్ నేతలు డిపో అభివృద్ధికి సహకరించాలి

విశాలాంధ్ర-రాజంపేట:ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు అసత్య ప్రచారాలు మాని డిపో అభివృద్ధికి సహకరించాలని వైయస్సార్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎన్,యస్ రెడ్డి అన్నారు. శుక్రవారం రాజంపేట పట్టణ కేంద్రంలోని డిపో గేటు వద్ద యూనియన్ నాయకులతో కలిసి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల పలు పత్రికల్లో అసిస్టెంట్ మేనేజర్ వైయస్సార్ యూనియన్ నాయకులకు అనుకూలంగా పనిచేస్తున్నారనే దానిపై వివరణ ఇచ్చారు. మంగళంపల్లి నైట్ హాల్ట్ సర్వీస్ ను మార్చడం వలన కండక్టర్, డ్రైవర్ నిద్రపోకుండా డ్యూటీ చేస్తున్నారన్నారు. దానిని యధావిధిగా కొనసాగించాలన్నారు. తప్పుడు గెట్ మీటింగులు మానుకొని డిపో అభివృద్ధికి సహకరించాలని సూచించారు.అంతేకాకుండా ఎంప్లాయిస్ యూనియన్ కార్యదర్శి పై విచారణ జరిపి చర్యలు తీసుకొని సమస్యలు పునరావృతం కాకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు నరసింహులు, రీజనల్ చైర్మన్ మాన్యం, గల్లా చంద్ర, కె.వి రమణ, రాజు, కే.జీ. నాయుడు తదితరులు పాల్గొన్నారు.

దోమల నియంత్రణకు గంబూషియా చేపలు

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : దోమల లార్వా ఎదగకుండా, దోమలను అదుపు చేసేందుకు చెరువులలో, లైయింగ్ ప్రాంతాలలో జిల్లా వైద్యశాఖాధికారి డాక్టర్ నాగరాజు, జిల్లా మలేరియా అధికారిని మనోరమ ఆదేశాల మేరకు శనివారం గంబూషియా చేపపిల్లలను వదిలినట్లు సబ్ యూనిట్ అధికారి నరసింహారెడ్డి తెలిపారు. బి.మఠం మండలం ఆరోగ్యకేంద్రం పరిధి లోని బొగ్గురువారిపల్లి, పలుగురాళ్లపల్లి, హరిజనవాడ, మల్లేపల్లి, లింగాలదిన్నెపల్లి, అనంతరాజపురం,బద్వేల్ నాగుల చెరువు, టేకూరుపేట పరిధిలోని మల్లకతువ, పోరుమామిళ్ల, నరసాపురం, మిద్దెల, హరిజనవాడ, యరసాల, మొదలగు ప్రాంతాలయందు వదలడం జరిగింది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు, ఏఎన్ఎంలు, ఏంఎల్ హెచ్‌పిలు, ఆశా కార్యకర్తలు, పాల్గొన్నారు.

సీపీఎస్, జీపీఎస్, యుపీఎస్ పెన్షన్ విధానాలతో ఉద్యోగుల భవిష్యత్ ప్రశ్నార్థకం

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : 1980 సంవత్సరం వరకు ఉద్యోగ, ఉపాధ్యాయులకు సరైన వేతనాలు ఉండేవి కావు.పదవీ విరమణ తర్వాత అందజేసే ప్రయోజనాలు కూడా అంతంత మాత్రంగానే ఉండేవి.తర్వాత కాలంలో ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులు, కీ.శే.వీణావిజయ రామ రాజు లాంటి సంఘనాయకులు పోరాటం ఫలితంగా జీవో 88 ను ఆర్థిక, ప్లానింగ్ శాఖ 26-3-1980 విడుదల చేసింది.ఈ ఉత్తర్యుల ప్రకారం పదవీ విరమణ చేస్తున్న ఉద్యోగులందరికీ గ్రాట్యుటీ, పెన్షన్,కమ్యుటేషన్ల పేరుతో కొంత మొత్తం డబ్బు అందుతూ వస్తుంది.అలాగే ఉద్యోగి మరణిస్తే అర్హతలు బట్టి ఒక్కరికి ఫ్యామిలీ పింఛను ఉండేది.దాంతో ఎలాగోలో బతుకును నెట్టుకొచ్చేవారు.అయితే ప్రభుత్వానికి ఈ విధానంతో భారంగా మారిందన సాకుతో సీపీఎస్, జీపీఎస్, యుపీఎస్ విధానాలు ప్రవేశ పెట్టారు. ఈ విధానాలతో సీపీఎస్ ఉద్యోగులకు ఒరిగేది ఏమీ లేదు.ప్రస్తుతం పింఛను ఫండ్స్ లో లాభాలు ఈవిధంగా ఉన్నాయి. ఎస్‌బిఐ పింఛను ఫండ్స్ 5.21,రిలయన్స్ ఫండ్స్ 5.37,ఐసిఐసిఐ ఫండ్స్ 6.69 లాభాలు ఉన్నాయి.ఇవన్నీ ప్రావిడెంట్ ఫండ్ పై ప్రభుత్వం చెల్లించే వడ్డీ శాతం కంటే తక్కువ.కాబట్టి సీపీఎస్ అభ్యర్థుల పెన్షన్ సొమ్ముపైన పేర్కొన్న ఫండ్స్‌లో వారి అనుమతి లేకుండా జమ చేయడం వల్ల వారు తీవ్రంగా నష్టపోతారు. పొరపాటునో, గ్రహపాటునో సీపీఎస్ ఉద్యోగి మరణిస్తే వారి ప్రాన్ ఖాతాలో ఉన్న సొమ్ము తోనే సెటిల్ చేస్తున్నారు. కావున సీపీఎస్, జీపీఎస్, యుపీఎస్ పెన్షన్ విధానాలో ఎన్నో షరతులు,చికుముళ్ళు ఉన్నాయి. ఉద్యోగుల సంక్షేమం ప్రభుత్వాలు పరమావధిగా భావించి సీపీఎస్ ఉద్యోగులకు పాత పింఛను విధానాన్ని పునరుద్ధరించాలని ఎస్‌టీయు సీపీఎస్ కమిటీ కన్వీనర్ సుబ్రమణ్యం డిమాండ్ చేశారు.

ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ ప్రధాన కార్యాలయాన్ని అమరావతికి తరలించొద్దు

విశాలాంధ్ర - ఖాజీపేట : రాయలసీమలోని నాలుగు జిల్లాలతో పాటు నెల్లూరు ఒంగోలు జిల్లాలకు ప్రధాన కేంద్రంగా వైయస్సార్ జిల్లా కేంద్రంలో ప్రగతి పథంలో నడుస్తున్న ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు ప్రధాన కార్యాలయం అమరావతికి తరలించాలనుకోవడం సహేతుకం కాదని వైసీపీ నేత ఏపీఎస్ఆర్టీసీ మాజీ జోనల్ చైర్మన్ రెడ్యం వెంకటసుబ్బారెడ్డి ఆవేదన వ్యక్తపరిచారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ విషయమై పునరాలోచన చేయాలని విజ్ఞప్తి చేశారు. ఖాజీపేట మండలం దుంపలగట్టు గ్రామంలో రెడ్యం విలేకరులతో మాట్లాడుతూ.. వైయస్సార్ జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ ప్రధాన కార్యాలయానికి విమాన రైలు బస్సు సౌకర్యాలు అణువుగా ఉన్నాయన్నారు. ఇప్పటికే రాయలసీమలోని వైఎస్ఆర్ జిల్లాలో ఉన్న కొప్పర్తిలో ఎంఎస్ఎంఈ టెక్నాలజీ సెంటర్ ను, కర్నూలులో ఉన్నటువంటి లోకాయుక్త, మానవ హక్కుల కమిషన్ కార్యాలయాలను అమరావతికి తరలించాలని నిర్ణయించిన చంద్రబాబు సర్కారు ప్రతి రంగంలో వెనుకబడిన సీమ పట్ల కూటమి సర్కార్ చర్యలు గోరుచుట్టు పై రోకలి పోటులా పరిణమించాయని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు. తక్షణం తరలింపు కార్యక్రమాన్ని నిలిపివేయాలని రెడ్యం కోరారు.

తూఫాన్ వర్షానికి కూలిన మిద్దిల్లు



విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరు పట్టణ పరిధిలోని నంద్యాల రోడ్డు 18 వ వార్డులో నివాసం ఉంటున్న చౌక్కమ్ అచ్చమ్మ మిద్దె తూఫాన్ ప్రభావంతో మూడు రోజుల నుంచి కురుస్తున్న వర్షానికి శనివారం మిద్దే కుప్పకూలింది. ఉదయం ఇంటోలో ఎవరు లేని సమయం లో కూలడంతో ఎటువంటి ప్రమాదం జరగలేదు.పేద రాలైన అచ్చమ్మ ను అధికారులు స్పందించి పరిహారం అందించి న్యాయం చేయాలనికోరుతోంది.

గంగనపల్లి శ్రీనివాసులుకి శ్రీ కృష్ణదేవరాయ అవార్డు

విశాలాంధ్ర-నందలూరు : సిటిజెన్ వెల్ఫేర్ ఫోరమ్, ఫ్రైడ్ ఇండియా కల్చర్స్ సంయుక్తంగా శుక్రవారం శ్రీకాళహస్తిలోని ఎంవీఎస్ ఫంక్షన్ హాల్ నందు నిర్వహించిన నేషనల్ లెవెల్ ఆర్ట్స్, కల్చరల్ అవార్డు ఫెస్ట్ లో,గత కొన్ని సంవత్సరాలుగా విశిష్టమైన సేవలు చేస్తున్న రాయల్ సేవ సమితి అధ్యక్షుడు గంగనపల్లి శ్రీనివాసులును దుష్యాలవతో సత్కారించి, శ్రీ కృష్ణ దేవరాయలు అవార్డుతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఫ్రైడ్ ఇండియా కల్చర్స్ సీఈఓ కోలా వెంకటేశ్వర రావు మాట్లాడుతూ చిన్న వయసులో నుండే సేవ కార్యక్రమాలు చేయడం గొప్ప విషయమని, ఇంకా సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలు చేయాలని కోరారు. గంగనపల్లి. శ్రీనివాసులు మాట్లాడుతూ తనను ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులకి, శ్రేయోభిలాషులకు, మిత్ర బృందానికి ఈ అవార్డు అంకితం ఇస్తున్నానని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని మంచి కార్యక్రమాలు చేసి ప్రజలకు సేవ చేస్తానని తెలియజేసారు.

ఘనంగా పత్రికల దినోత్సవం వేడుకలు

విశాలాంధ్ర - బ్రహ్మంగారిమఠం : జాతీయ పత్రికల దినోత్సవం వేడుకలను బ్రహ్మంగారి మఠం మండల ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు సంఘం ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో జాతీయ పత్రికల దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి పార్క్ సమీపంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. సందర్భంగా జర్నలిస్టు సంఘం మండల కార్యదర్శులు నారాయణ మాట్లాడుతూ ప్రభుత్వాలు జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని జర్నలిస్టుల పైన జరుగుతున్న దాడులను అరికట్టి జర్నలిస్టులకు సంక్షేమ పథకాలు ప్రభుత్వాలు కల్పించాలని అర్హులైన ప్రతి జర్నలిస్టులకు అక్రిడేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టు సంఘం ఉపాధ్యక్షులు అమ్మిశెట్టి వెంకటసుబ్బయ్య, రామనాయుడు చంద్రశేఖర్ మాట్లాడుతూ జర్నలిస్టుల పైన బెదిరింపులు తప్పుడు కేసులు బనాయించకుండాచూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టుల సంఘం సభ్యులు, గురయ్య, జయరాం, రసూల్, వెంకటసుబ్బయ్య నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయ వారోత్సవాల్లో చెస్ పోటీలు

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : 57 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా జిల్లా కేంద్ర గ్రంథాలయంలో శనివారం కడప జిల్లా చెస్ అసోషియేషన్ కార్యదర్శి బి.అనీస్ దర్బారీ ఆధ్వర్యంలో కడప నగరంలోని పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులతో చెస్ పోటీలు నిర్వహించారు. గ్రంథాలయ ఉద్యమానికి తోడ్పడిన ఇద్దరు ప్రధాన ఉద్యమకారుల జీవితాల గురించి ప్రసంగాలు జరిగాయి. ఈ ప్రసంగా కార్యక్రమానికి అధ్యక్షులుగా అమీరుద్దీన్ వ్యవహరించారు. గాడిచర్ల హరి సర్వోత్తమ రావు గురించి డా.జీవీసాయి ప్రసాద్, అయ్యంకి వెంకట రమణయ్య గురించి డా.అనుగూరు చంద్ర శేఖర్ రెడ్డి ప్రసంగించారు. గాడిచర్ల అటు స్వాతంత్ర్య ఉద్యమంలోను, ఇటు గ్రంథాలయ ఉద్యమంలోను పాల్గొని ప్రజలను చైతన్య వంతులను చేశారని పేర్కొన్నారు. గ్రంథాలయ ఉద్యమ పితామహుడు అయ్యంకి వెంకట రమణయ్య తన జీవితాన్నంతాగ్రంథాలయ ఉద్యమానికి ధార పోశారని వక్తలు పేర్కొన్నారు. తన 12వ ఏటనే బిపిన్ చంద్ర పాల్ భోధనలతో ప్రేరేపితుడయ్యారని అన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ లైబ్రేరియన్ పవన్ కుమార్, లైబ్రేరియన్లు బాబ్జి, సుబ్రహ్మణ్యం గ్రంథాలయ సంస్థ సిబ్బంది రాజ్ కుమార్, శ్రీనివాసాచార్, మనోహర్ తదితరులు గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.

రీడీ ప్లోమెంట్ ఏయన్ఎంలను రిలీవ్ చేయాలి

విశాలాంధ్ర-కడప : కడప నగరంలోని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ కార్యాలయంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి ఛాంబర్ నందు జిల్లా ఎన్జీఓ నాయకులు కలిసి రీడీప్లోమెంట్ ఏయన్‌యమ్‌లను రిలీవ్ చేయమని ఎన్జీఓ జిల్లా అధ్యక్షులు బి. శ్రీనివాసులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు వై. ప్రసాద్ యాదవ్, జిల్లా సహా అధ్యక్షులు టి తిమ్మారెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు యమ్. బాలపుల్లయ్య కోరారు.డియంఅండ్‌హెచ్‌ఓ నాగరాజు మాట్లాడుతూ కమీషనర్‌ను అడిగి రిలీవ్ చేస్తామన్నారు.

చెట్లును పెంచుదాం.. కాలుష్యాన్ని నివారిద్దాం

విశాలాంధ్ర- బ్రహ్మంగారిమఠం : మండలంలోని మల్లెగుడి పాడు గ్రామంలో శనివారం సబల్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో జీవ వైవిధ్యం భూసార సంరక్షణ ,ప్రకృతి వ్యవసాయం స్లోగన్స్‌తో ర్యాలి నిర్వహించారు.భూసార పరిరక్షణ జీవ వైవిధ్య సంరక్షణ ముఖ్య ఉద్దేశ్యంగా సబల్ ప్రాజెక్ట్ ఏర్పాటు అయినది.ఈ ర్యాలి గ్రామ సభ్యులతో స్కూల్ పిల్లలతో నిర్వహించారు.క్లస్టర్ కో ఆర్డినేటర్ మహేష్ మాట్లాడుతూ కాలుష్యం పెరిగిపోతుంది కనుక కచ్చితంగా ప్రతి ఒక్కరు చెట్లను పెంచాలి అని తెలిపారు.కిసాన్ మిత్ర జయన్న మాట్లాడుతూ రైతు సమస్యల పరిష్కారానికి సియస్ ఏ అంటే సంస్థ హెల్ప్ లైన్ నంబర్ 8500983300 కాల్ చేయాలని రైతులకు సూచించారు.ఈ ర్యాలి లో సబల్ ప్రాజెక్ట్ క్లసర్ కో అర్డినేటర్ మహేష్,సియస్ఏ కిసాన్ మిత్ర జయన్న, యువకులు,యస్.హెచ్.జి మహిళలు,విద్యార్థులు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్ల సంక్షేమ బోర్డు సాధనకై పోరాడుదాం : సాంబశివ

విశాలాంధ్ర-మదనపల్లె: ఆటో డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు సాధనకై ఆటో డ్రైవర్లు ఐక్యంగా పోరాడుదామని, జీవో నెంబర్ 21, 31 రద్దు చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ డిమాండ్ చేశారు.ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కారం చేయాలని కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ అమలు చేయాలని కోరుతూ శనివారం విజయవాడలో జరుగుతున్న ధర్నాకు సంఘీభావంగా ఏపీ ఆటో డ్రైవర్స్, వర్కర్స్ ఫెడరేషన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మదనపల్లి టమోటా మార్కెట్ యార్డు వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సాంబశివ మాట్లాడుతూ టిడిపి, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వం అధికా రంలోకి వచ్చాక ఆటో డ్రైవర్లకు ఈపిఎఫ్, ఈఎస్ఐ పెన్షన్ తో కూడిన సంక్షేమ బోర్డు చేస్తామని, డ్రైవర్లకు వాహన మిత్ర రూ.15000 ఇస్తామని డీజిల్ పెట్రోల్ ధరలు తగ్గిస్తామని డ్రైవర్ల పిల్లలకు విద్య దీవన మంజూరు చేస్తామన్నారు. జీవో నెంబర్ 21,31 రద్దు చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చి నాలుగు నెలలు గడిచిపోయినా ఒక హామీ కూడా అమలు చేయలేన్నారు.పెట్రోల్, డీజిల్,గ్యాస్ ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న జనాభా అవసరాలు తీర్చడంలో ఆటో డ్రైవర్లు కీలక పాత్ర పోషిస్తున్నారని వీరి సమస్యలు పరిష్కారం చేయడానికి ప్రభుత్వం ముందుకు రావాలని కోరారు.మోటార్ వాహనాలపై భారీ జరిమానాలను వేసేందుకు ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో- 21,31లను వెంటనే రద్దు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మదనపల్లి పట్టణ కార్య దర్శి తిరుమల,ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు రెడ్డప్ప, మురళి,కరీముల్లా, రవి, జహంగీర్, వెంకటేష్,రెడ్డి, సయ్యద్ భాషా,ముభారక్ పాల్గొన్నారు.

పిల్లల ఆరోగ్యం- దేశానికి సౌభాగ్యం..

విశాలాంధ్ర -కడప : రాష్ట్రీయ బాలల ఆరోగ్య కార్యక్రమానికి సంబంధించి శనివారం కడప నగరం లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో విద్యార్థినీలకు స్కూల్ హెల్త్ స్క్రీనింగ్ పరీక్షలను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నాగరాజుప్రారంభించారు. జిల్లాలో 6 నెలల నుండి-5 సంవత్సరాల వయసు పిల్లలకు ప్రతి అంగనవాడి సెంటర్ నందు 6 సం.ల నుండి 15 సం.ల బాల బాలికలకు ప్రతి ప్రభుత్వ పాఠశాలలో ఆరోగ్య పరీక్షలు నిర్వహించి వాటి వివరములను ఆరోగ్య ప్రగతి రికార్డులో నమోదు చేసి, వైద్య చికిత్సలు అందచేయవలనన్నారు. ఏదైనా లోపం ఉంటే సమీప సిహెచ్సిస్, డిహెచ్, ఎహెచ్, డి ఐ ఈ సి, రిమ్స్ కు గాని రెఫరల్ చేయాలని సూచించారు.జిల్లాలో ప్రతి గురు, శనివారం బాల బాలికల ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు.విద్యార్థినిలకు వ్యక్తిగత పరిశుభ్రత, రక్తహీనత,చర్మ వ్యాధులు, చెవి,దంత సమస్యలపై అవగాహన కల్పించారు. ఆరోగ్య సమస్యలు ఏమైన వున్నచో డాక్టర్‌తో పరీక్షలు చేయించుకొని మందులు వాడవలయునని. "పిల్లలు ఆరో గ్యంగా ఉంటేనే దేశ వికాసానికి సౌభాగ్యం" అని విద్యార్థులకు తెలియ చేశారు.గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ మాధవి లత ప్రతి విద్యార్థినిలకు ఆరోగ్య పరీక్షలు చేపిస్తామని తెలిపారు. "లైబ్రరీ వారోత్సవాల" సందర్భంగా లైబ్రెరీ రూంను జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆడిజికారి డాక్టర్ నాగరాజు ప్రారం భించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్బీ ఎస్కె నోడల్ ఆఫీసర్ డాక్టర్ రమేష్,యూపీహెచ్సి వికలాంగుల కాలనీ మెడికల్ ఆఫీసర్ డా.అనూష, ఓబీ ఎస్కె ప్రోగ్రాం మేనేజర్ నవీన్, హెల్త్ ఎడ్యుకేటర్ కుమారి, గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు, సూపర్వైసర్స్, విద్యార్థినిలు ఆర్బియేస్కె స్టాఫ్ పాల్గొన్నారు.

ఉద్యమకారులను స్మరించుకోవడం మన ధర్మం

విశాలాంధ్ర- పులివెందుల: గ్రంధాలయాల స్థాపన కోసం పోరాడిన ఉద్యమ కారులను స్మరించుకోవడం మన ధర్మమని వక్తలు పేర్కొన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం 57వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాలను పురస్కరించుకుని సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రంధాలయాల కోసం శ్రమించిన డాక్టర్ ఎన్ ఆర్ రంగరాజన్, పోతూరు నాగభూషణం, ఈఎన్‌జి వెంకటరమణయ్యల జీవిత చరిత్రను విద్యార్థులకు వివరించారు. ఈకార్యక్రమంలో గ్రంధాలయ అధికారి కిరణ్‌కుమార్, టీచర్ శాంతి తదితరులు పాల్గొన్నారు.

లింగాలలో.. లింగాల గ్రంథాలయంలో శనివారం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల పురస్కరించుకొని గ్రంధాలయ అధికారి జయమ్మ ఆధ్వర్యంలో ఈ పరీక్షలు ఏర్పాటు చేశారు. వారోత్సవాల ముగింపు రోజున విజేతలకు బహుమతులను అందజేస్తామని ఆమె వెల్లడించారు. క్రమంలో లైబ్రేరియన్ జయమ్మతో పాటు ప్రధానోపాధ్యాయులు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అన్న ప్రసాదాలు వితరణ

విశాలాంధ్ర - బద్వేలు : విద్యాదాత కీ.శే. సానపు రెడ్డి గోపాల్ రెడ్డి సతీమణి కీర్తిశేషులు సానపరెడ్డి నాగ ఓబులమ్మ జ్ఞాపకార్థం సందర్భంగా కార్తీక మాసం పురస్కరించుకొని శనివారం పట్టణంలోని నెల్లూరు రోడ్డులో వెలసిన శ్రీ దేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో స్వామివారిని దర్శించుకున్న భక్తులందరికీ అన్నప్రసాద కార్యక్రమాన్ని బోవిళ్ల వారి పల్లెకు చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త సానపరెడ్డి రాధాకృష్ణారెడ్డి సహకారంతో వారి కుటుంబ సభ్యుల చేతుల మీదుగా దేవాలయం ఈవో ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ బాది రెడ్డి వెంకటరామిరెడ్డి కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అన్న ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు, అనంతరం స్థానపురెడ్డి రాధాకృష్ణారెడ్డి ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు, తెలిపారు. వారి వారి కుటుంబ సభ్యులకు శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని పలువురు ఆకాంక్షించారు.

శ్రీవారి సన్నిధిలో ఆర్యవైశ్య కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్‌కు ఘన సన్మానం

విశాలాంధ్ర- అట్లూరు: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమితులైన బద్వేల్ పట్టణవాసి పరిటాల వెంకట సుబ్బయ్యకు శనివారం సిద్ధవటం రోడ్డులో వెలసిన శ్రీ మహాలక్ష్మి గోదాదేవి సహిత శ్రీ వేంకటేశ్వర స్వామి అభయ ఆంజనేయ స్వామి ఆలయంలో, ఆలయ కమిటీ నిర్వాహకులు, కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో వారిని సాధారణంగా ఆహ్వానం పలుకుతూ స్వామి వారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి వస్త్రంతో సత్కరించి వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సీనియర్ న్యాయవాది పివిఎన్ ప్రసాద్ ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కెవి సుబ్బారావు శ్రీ కోదండ రామస్వామి దేవాలయం అధ్యక్షులు పేర్ల జనార్ధన్ రావు వ్యవసాయ మార్కెట్ యార్డు మాజీ డైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్ తోపాటు పలువురుకి స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన సీనియర్ న్యాయవాది పివిఎన్ ప్రసాద్ ఆర్యవైశ్య వర్తక్ సంఘం అధ్యక్షులు కే వి సుబ్బారావులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ఆర్యవైశ్యులను గుర్తించి జిల్లాలోనే మొదటగా నామినేటెడ్ పోస్టల్ లో ఆర్యవైశ్య స్టేట్ కార్పొరేషన్ డైరెక్టర్గా బద్వేల్ పట్టణానికి చెందిన పరిటాల వెంకటసుబ్బయ్యను నియమిస్తూ ఉత్తర్వ జారీ చేయడం సంతోషకరమన్నారు బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ సమన్వయకర్త రితీష్ రెడ్డి, రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ ఉపాధ్యక్షులు కొత్తపు మునిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే లింగారెడ్డి, జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డిగారిల సహకారంతో స్టేట్ డైరెక్టర్‌గా పరిటాల వెంకటసుబ్బయ్యకు పదవి రావడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ సెక్రెటరీ గుడిసిపాటి అంకయ్య, ట్రెజరర్ వల్లంకొండు శివకుమార్, మెంటా వెంకట నాగేంద్ర, బండారు సురేష్ బాబు, దాస సతీష్ కుమార్, మరియు జొన్నలగడ్డ సుధాకర్ (వస్త్రం) వినోద్ వినోద్ కుమార్, ఓలేటి సురేంద్ర కుమార్, సత్తారు మహేంద్ర, బయన వెంకటసుబ్బయ్య, నేలపాటి వెంకటసుబ్బయ్య, తోపాటు పలువురు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో ఆసక్తిని పెంచిన వ్యాసరచన పోటీలు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక శాఖ గ్రంథాలయంలో శనివారం విద్యార్థినీ విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కృష్ణ చైతన్య పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామ్మోహన్‌రెడ్డి, గ్రంథాలయ నిర్వాహకురాలు ఉమాదేవి, రీడర్స్ పాల్గొన్నారు.

కామ్రేడ్ పగిడి చెన్నయకు సిపిఐ ఘన నివాళి

విశాలాంధ్ర- పోరుమామిళ్ల రూరల్ : నిరంతరం కార్మికుల కోసం పనిచేసిన కామ్రేడ్ పగిడి చెన్నయ్య నాలుగో వర్ధంతి వారి స్వగ్రామమైన టేకూరు గ్రామంలో ఘనంగా సిపిఐ, ప్రజా సంఘాల ఆధ్వ ర్యంలో ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ ఏరియా సహాయ కార్యదర్శి పిడుగు మస్తాన్, కార్మిక సం ఘాల నాయకులు మాట్లాడుతూ భారత కాంగ్రెస్ పార్టీ సిపిఐ పోరుమామిళ్ల మండల సమితి ఆధ్వర్యంలో పగిడి చెన్నయ్య ప్రతినిత్యం భవన నిర్మాణ కార్మిక సంఘంలో పనిచేసే కార్మికుల కోసం ఇంటి పట్టాలు,బంజరు భూములు కోసం, పనిచేసిన కార్మికునిగా పార్టీ ఏ పిలుపు ఇచ్చిన, ఎంత దూరమైనా ఎక్కడికి వెళ్లి పార్టీ నిబంధన, కార్మిక సంఘ నాయకుడిగా పని చేసిన వ్యక్తి పగిడి చెన్నయ్య అని కొనియాడారు. అలాగే టేకురుపేట ప్రాంతంలో కల్లూరు తిరుపతిరెడ్డి, చెన్న కృష్ణారెడ్డి, ఖాదర్ ఖాన్, భాష వారి సహకారంతో నిరంతరం పార్టీ ప్రజా సమస్యల పైన పోరాటం చేసిన వ్యక్తి అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు సనమాల చెన్నయ్య,, కలసపాడు మండల కార్యదర్శి సునీల్, బి కోడూరు మండల కార్యదర్శి ప్రసాద్ రావు, ఏఐటీయూసీ మండల కార్యదర్శి సఫా, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు మెరుగు రమేష్, అల్లప్ప, వెంకటేష్, మీ కుటుంబ సభ్యులు, చిన్న రాయుడు, శ్రీకాంత్, ఈశ్వరమ్మ, సిద్ధయ్య, నాగరాజు, దానం, జయ రాములు, మీడియా నాయకులు, గుడిమే బాలస్వామి, విజయ్ బాబు పాల్గొన్నారు.

కార్తీకమాసంలో వనభోజనాలకు ప్రత్యేకత

విశాలాంధ్ర-పులివెందుల: కార్తీక మాసంలో వనభోజనాలకు ప్రత్యేకత ఉంది. పురాణాల ప్రకారం ఉసిరి చెట్టును ధాత్రి చెట్టు అని పిలుస్తారు. క్షమించే గుణానికి ప్రతీకంగా భావించే ఉసిరి చెట్టును లక్ష్మీ దేవి స్వరూపంగా పరిగణిస్తారు. అందుకే కార్తీక మాసంలో ఉసిరి చెట్టు ఉండే వనంలో వనభోజనాలు చేస్తారు. విష్ణుమూర్తిని అర్పించి వన భోజనం చేయడం వల్ల దోషాలు తొలగిపోతాయని పురాణాలు చెబుతున్నాయి. కార్తీక మాసం నాటికి వానలు ముగిసి వెన్నెల రాత్రులు ప్రారంభమవుతాయి చలి కూడా అంతగా ముదరని సమ శీతోష్ణ వాతావరణం ఉంటుంది. మనకు ఆనందాన్ని ఆహ్లాదాన్ని కలిగించే మాసం ఈ కార్తీకమాసం. ఆధ్యాత్మికపరంగా శివ కేశవులకు కార్తీక మాసం ప్రీతికరమైనదని పురాణాల్లో చెప్పబడింది. వృక్షాలు మొక్కలు చెట్లు చిగురించి పరిశుద్ధమైన ఆరోగ్యకరమైన ప్రాణవాయువును విహరింప చేసేదే ఈ కార్తీక మాసం ఈ కార్తీక మాసంలో వనభోజనాలకు వెళ్లాలని పూర్వీకులు చెప్పేవారు. ప్రాచీన కాలం నుంచి నేటికీ వనభోజనాల కార్యక్రమం మన సాగుతోంది. కార్తీక మాసం వచ్చిందంటే తెలుగు రాష్ట్రాలలో వనభోజనాల సందడి కనిపిస్తుంది. ఓ వృక్షం కింద దేవతా విగ్రహాలను ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించాలి. శాకాహార వంట పూర్తయిన తర్వాత ఆ పదార్థాలను పూజా స్థలానికి చేర్చి అందరూ కలిసి దేవతారాధన చేయాలి అనంతరం ప్రసాదాన్ని వడ్డించుకోవాలి. ఆ తరువాత ఆటపాటలకు అవకాశం ఇవ్వాలి. దీంతో బందాలు బలపడతాయని పెద్దలు తెలిపారు. వనము అంటే అనేక వృక్షాల సముదాయం. రావి మర్రి మారేడు మద్ది మోదుగ జిమ్మీ ఉసిరి నేరేడు మామిడి వృక్షాలతో పాటు తులసి అరటి జామ కొబ్బరి రకరకాల పూల మొక్కలతో దీన్నే మనము అంటారు దాహం వేస్తే దప్పిక తీరడానికి ఓ సెలయేరు లేదా నీటి వసతి ఉండాలి.వనం అంటే నివసించడానికి అనువైన ప్రదేశం అని అర్థం.వృక్షాలు మొక్కలు దేవతలకు మహర్షులకు ప్రతిరూపాలు ఇలాంటి వనాలను ఏడాదికి ఒక్కసారైనా దర్శించాలని పూర్వీకులు చెబుతున్నారు అందుకు ఆధ్యాత్మిక ఆరోగ్య కారణాలు ఉంటాయని వారు వెల్లడించారు. ఈ కార్తీకమాసం మేలుజరగాలని, రాష్ట్రం సుబిక్షంగా ఉండాలని ఆశిద్దాం.

స్థల సమస్య పరిష్కారం చేయండి

విశాలాంధ్ర- సిద్ధవటం : మండలంలోని, శాఖ రాజు పల్లె పంచాయతీ బ్రాహ్మణ పల్లె గ్రామానికి చెందిన వెంకట సుబ్బారెడ్డి ఇంచార్జ్ తాసిల్దార్ కు వినతిపత్రం సమర్పించారు. సర్వేనెంబర్,394 నందు ఒక ఎకరా,88 సెంట్లు భూ సమస్య పరిష్కరించాలని గత కొన్ని సంవత్సరాలుగా కార్యాలయం చుట్టూ తిరిగినా సమస్య పరిష్కారం కాలేదని సమస్య పరిష్కరించాలని కోరారు.

19న పీలేరులో ఉద్యోగ మేళా

విశాలాంధ్ర – పీలేరు : పీలేరులోని సంజీవ గాంధీ ప్రభుత్వడిగ్రీ కళాశాలలో ఈ నెల 19 న ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ సుధాకర్ రెడ్డి తెలిపారు. చిన్నతరహ ఆర్థిక సంస్థలు కే ఎల్ (గ్రూప్స్, సుగుణ ఫుడ్ వెర్, అపోలో ఫార్మసి సంస్థలలో ఉద్యోగ కల్పన నిమిత్తం మేళా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ మేళకు టెన్త్, ఇంటర్, డిగ్రీ, డిప్లమా, ఐటిఐ గల అభ్యర్థులు తమ పూర్తి బయో డేటతో మేళాలో పాల్గొనాలని తెలిపారు.

వైఎస్సార్సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా పాకా సురేష్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్య మంత్రి వైఎస్ జగన్మో హన్రెడ్డి ఆదేశాల మేరకు వైఎస్సార్సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా పాకా సురేష్ కుమార్‌ను నియమించారు. ఈ మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది. పాకా సురేష్ కుమార్ ప్రస్తుతం కడప నగర పాలక సం స్థలో 47వ డివిజన్ కార్పొరేటర్‌గా ఉన్నారు.

ఘనంగా గ్రంధాలయోద్యమకారుల సంస్మరణ సభ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని ప్రథమ శ్రేణి గ్రంథాలయం నందు 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా మూడవ రోజు గ్రంథాలయోద్యమ కారుల సంస్మరణ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి చాడముని రెడ్డి, రిటైర్డ్ టీచర్‌లు మాట్లాడుతూ గ్రంథాలయ ఉద్యమకారులైన అయ్యంకి వెంకటరమణ అయ్యగారు గాడిచర్ల హరి సర్వోత్తమ రావు ఎస్.ఆర్ రంగ నాథన్ వారి యొక్క సేవలను విధ్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రమణ మహర్షి స్కూల్ డ్రాయింగ్ మాస్టర్ నాగరాజు, వైవిఎస్ స్కూల్ డ్రాయింగ్ మాస్టర్ బాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో 150మంది విధ్యార్థులు పాల్గొన్నారు.

పురుగుమందు తాగిన యువకుడు

విశాలాంధ్ర-మదనపల్లె : అవసరం నిమిత్తం అప్పిచ్చిన మహిళ నలుగురిలో తన పరువు తీసిందని ఓ యువకుడు పురుగులమందు తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డాడు. ఈ సంఘటన శనివారం మదనపల్లె మండలంలో జరిగింది. బాధితుడి కథనం మేరకు ఇసుకనూతిపల్లెకు చెందిన శ్రీనివాసులు (40) అదే ప్రాంతానికి చెందిన తనకు సన్నిహితంగా ఉన్న ఓ మహిళ వద్ద అవసరాల కోసం కొంత నగదును అప్పుగా తీసుకున్నాడు. ఆ నగదును సకాలంలో తిరిగి ఇవ్వకపోవడంతో ఆ మహిళ నలుగురులో అవమానకరంగా మాట్లాడి పరువు తీసింది. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన శ్రీనివాసులు పురుగులమందు తాగి ఆత్మ హత్యాయత్నానికి పాల్పడ్డాడు. గమనించిన కుటుంబీకులు బాధితున్ని మదనపల్లె జిల్లా ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తాలూకా సిఐ కళా వెంకటరమణ తెలిపారు.

గత ప్రభుత్వ నాయకుల నిర్లక్ష్యంతో ఇద్దరు ఈవోలు సస్పెండ్

విశాలాంధ్ర- పీలేరు : పీలేరు పట్టణంలోని గత ప్రభుత్వంలో మూడు కోట్ల అవినీతి జరిగిందని అవినీతి ఆరోపణలపై ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి అధికారులతో దర్యాప్తు మమరం చేయడంతో గత ప్రభుత్వంలోఉన్న సర్పంచ్ ల హయాంలో ఈవోలు వరప్రసాద్, గఫూర్ ఇద్దరిపై సస్పెండ్ ఆర్డర్లు వచ్చినట్లు అధికారులు తెలియజేశారు.గత ప్రభుత్వ నాయకుల వల్ల ఇద్దరు అధికారులు సస్పెండ్ రావడం చర్చనీయాంశంగా మారింది ఇద్దరు సర్పంచులకు చెక్ పవర్ రద్దు అయిన విషయం అందరికి తెలిసిందే.

ఎమ్మార్పీఎస్ భవనం పారంభం

విశాలాంధ్ర-రామాపురం : మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మాదిగల రిజర్వేషన్ పోరాట సమితి కార్యాలయాన్ని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి పెద్దపల్లి శేఖర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదిగల కోసం మండల స్థాయిలో మాదిగల హక్కుల కోసం ఆఫీసును ఏర్పాటు చేసుకోవడం హర్షణీయమన్నారు. అనంతరం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు స్థలం కేటాయించాలని ఏపీ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.మండల కేంద్రంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు స్థలం కేటాయించాలని మండల డిప్యూటీ తహసిల్దార్‌కి వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఏపీ ఎమ్మార్పీఎస్ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు ఎద్దుల పల్లి చెన్నకేశవులు, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, వీరబల్లి మండల అధ్యక్షులు శ్రీనివాసులు, రామాపురం మండల గౌరవ అధ్యక్షులు రమణయ్య, ఆంజనేయులు (మాస్), బాబు, శివ, ఈశ్వరయ్య, ఏపీ ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు, మండలంలోని దళితులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

రావణకాష్టంలా డంపింగ్ యార్డు

దట్టమైన పొగలతో ప్రజలు సతమతం -నివారించాలని జనం డిమాండ్

ప్రజా సమస్యల పరిష్కార వేదిక'లో ఫిర్యాదుకు రంగం సిద్ధం

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక కడప రోడ్డులోని జువారీ రైల్వే లైన్ పక్కన తాత్కాలిక ప్రాతిపదికన కొనసాగుతున్న డంపింగ్ యార్డులో నిత్యం రావణకాష్టంలా మంటలు మండుతున్న నేపథ్యంలో స్థానికులతో పాటు సమీప గ్రామాలైన తిప్పలూరు, సుంకేసుల ప్రజలు సతమతమవుతున్నారు. డంపింగ్ యార్డులోని వ్యర్థాలకు నిప్పు పెడుతున్న కారణంగా దట్టమైన పొగలు అలుముకుం టున్నాయి. ఫలితంగా శ్వాసకోశ, గుండెజబ్బులతో పాటు ఊపిరి తిత్తులు, దగ్గు, జలుబు వంటి రోగాల బారిన పడుతున్న ప్రజల కష్టాలు అన్నీ ఇన్నీ కావు. ఎంత మొత్తుకున్నా డంపింగ్ యార్డు తరలింపు చర్యలు శూన్యం కావడంతో ప్రజల బాధలు వర్ణనాతీతం. ఎర్రగుంట్ల పురపాలిక పరిధిలోని చెత్తాచెదారం, వ్యర్థాలను ఇక్కడ పడవేసి నిప్పు పెట్టడం పరిపాటిగామారింది. ఇక్కడ పడేస్తున్న వ్యర్థాల కోసం ఊరకుక్కలు, పందులు విచ్చలవిడిగా సంచరిస్తున్నాయి. వీటి కారణంగా కూడా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న తీరు బాధాకరం. అలాగే సమీప పంట పొలాలపై పందులు దాడులు చేసి పంటలను ధ్వంసం చేస్తున్న తీరుపై రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దట్టమైన పొగలు సమీపంలోని వ్యాపార సముదాయాలతో పాటు తిప్పలూరు, సుంకేసుల గ్రామాలను కమ్మేస్తున్నాయి. దీంతో ఊపిరాడక చాలా మంది అవస్థలు పడుతున్నారు. ఎర్రగుంట్ల పట్టణం వైపు దుర్గంధంతో పాటు పొగలు ప్రయాణిస్తున్నాయి. ముఖ్యంగా కడప రోడ్డు వైపు క్రాంతినగర్, నారాయణస్వామి నగర్, రెడ్డినగర్, సాయినగర్, మహేశ్వరనగర్ ప్రాంతాల నివాసితులకు కష్టాలు ఎదురవుతున్నాయి. మరీముఖ్యంగా చికెన్, మటన్ వ్యాపారుల ద్వారా డంపింగ్ యార్డుకు చేరుతున్న వ్యర్థాలకు నిప్పు అంటుకున్న సమయంలో భరించలేని దుర్వాసనతో కూడిన పొగలు అలుముకుంటున్నాయి. చెడు పొగ కారణంగా చిన్నపిల్లలు, వృద్ధులు అమితంగా శ్వాస పీల్చుకునేందుకు అవస్థలు పడాల్సి వస్తోంది. ఇంత జరుగుతున్నా పట్టించుకునే వారు కరువయ్యారు. ప్రజల ఆరోగ్యాలపై అధికారుల్లో చిత్తశుద్ధి లోపించిందనడానికి ఇక్కడ రావణకాష్టంలా మండుతున్న డంపింగ్ యార్డు ప్రత్యక్ష తార్కాణమని పలువురు అభిప్రాయపడుతున్నారు.ఈ నేపథ్యంలో పలువురు అభ్యుదయ వాదులు సమస్యను ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నాలు ప్రారంభించారు.

రేపు నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, సీడ్యాప్ మరియు జిల్లా ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతీ యువకులకు 18వ తేదిన పాలిటెక్నిక్ కళాశాల నందు ఇంటర్వ్యూలు జరుగుతాయని కళాశాల ప్రిన్సిపాల్ అశోక్ బాబు తెలిపారు. ఈ జాబ్‌మేళా కార్యక్రమం ద్వారా షిర్డిసాయి ఎలక్ట్రికల్ లిమిటెడ్, అమరరాజా గ్రూప్, ఏఐఎల్ డిక్సోన్, నవభారత్ ఫెర్టిలైజర్స్, యంగ్ ఇండియా వంటి ప్రముఖ 5కంపెనీలలో ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు జరుగుతాయని తెలిపారు. టెన్త్, ఇంటర్, డిగ్రీ, ఐటీఐ, డిప్లొమా, బీటెక్ చదివి 18 నుండి 30సంవత్సరముల వయస్సు కలిగిన యువతీ, యువకులు అర్హులని తెలిపారు. వేతనం నెలకు రూ.10వేల నుండి రూ.20వేల వరకు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. మరిన్ని వివరాలకు 88862 97300 అనే నంబరుకు సంప్రదించాలని తెలిపారు.

రాష్ట్రీయ బాల ఆరోగ్య కార్యక్రమం ప్రారంభం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని గిడ్డంగి వీధి అంగన్వాడి కేంద్రం నందు 'రాష్ట్రీయ బాల ఆరోగ్య కార్యక్రమంను వైద్యా ధికారి డా. భరత్ నారాయణ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి శనివారం అంగన్వాడి కేంద్రంలో 6నెలలు మొదలుకొని 5సంవత్సరాల వరకు పుట్టుకతో వచ్చే లోపాలను మరియు ప్రతి గురువారం స్కూల్ల నందు 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు గల పిల్లలో బాల్యంలో వచ్చే వ్యాధులను, 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు గల పిల్లలో కౌమర ఆరోగ్యం గురించి స్క్రీనింగ్ చేస్తారని, పుట్టుక లోపాలు అంటే పెదవి చీలిక, అంగిట్లో చీలిక, చిన్న తల, పెద్దతల, సంక్రమిత కంటిపొర, సంక్రమిత గుండె జబ్బులు, నెలలు నిండకుండా పుట్టిన పిల్లలు, అలాగే బాల్యంలో వచ్చే వ్యాధులు ఏవి అనగా చర్మ వ్యాధులు, చెవి సంబంధిత సమస్యలు, శ్వాసకోస వ్యాధులు, మూర్చ వ్యాధి, దంత సంబంధిత సమస్యలు, గుండె జబ్బులు మొదలగునవి, పిల్లల ఆరోగ్యమే దేశ సౌభాగ్యం కావున మీ పిల్లలందరికి ఆరోగ్య పరీక్షలు చేయించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ వెంకటేశ్వర్లు, అంగన్వాడి సూపర్‌వైజర్ లక్ష్మమ్మ, ఏఎన్ఎం, ఆశా మరియు అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

రోగిపై చిందులేసిన డాక్టర్

సూపరింటెండెంట్ కు ఫిర్యాదు

విశాలాంధ్ర- మదనపల్లె : మదనపల్లె సర్వజన బోధనాస్పత్రి లోని ఓ డాక్టర్ చికిత్స కోసం వచ్చిన రోగిపై చిందులేశాడు. దీంతో బాధితురాలు సూపరింటెండెంట్ కు ఫిర్యాదు చేసింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు నిమ్మనపల్లె మండలం, చల్లావారిపల్లెకు చెందిన వెంకట లక్ష్మమ్మ (85) అనారోగ్యంతో తన బంధువు మాలతితో శనివారం మదనపల్లె సర్వజన భోధన ఆసుపత్రికి వచ్చింది. ఓపి చీటీతో ఉదయం 9:40 గంటలకు 118వ ఓపిలో డాక్టర్ వద్దకు వెళుతుండగా రోగిని పరీక్షించాల్సిన డాక్టర్ వరప్రసాద్ బయటికి వెళ్లండంటూ కసురుకుని తరిమేశాడు. కొంచెం తలుపు మూసి అక్కడున్న ట్రైనీ విద్యార్థినులకు గులాబి పువ్వు ఇచ్చి వారితో ముచ్చట్లలో మునిగిపోయాడు. ఇది చూసిన రోగి, సహాయకురాలు ఇందుకోసమా తమను బయటికి పంపిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ వెంటనే మెడికల్ సూపరిండెంట్ గాయిత్రీ దేవికి ఫిర్యాదు చేశారు. సూపరిండెంట్ డాక్టర్ వరప్రసాద్ ను పిలిచి విచారించి పంపించారు. సూపరిండెంట్ చాంబర్ నుండి బయటికి వచ్చిన డాక్టర్ పేషంట్ బంధువులతో వాగ్వివాదానికి దిగడంతో నువ్వు డాక్టరా.. రోమియోవా.. అని ప్రశ్నించడంతో అక్కడినుండి జారుకున్నాడు. దీనిపై మెడికల్ సూపరిండెంట్ గాయిత్రీ దేవిని వివరణ కోరగా డాక్టర్ ను మందలించామని, ఆసుపత్రిలో సిబ్బంది తక్కువగా ఉన్నా ఆసుపత్రిని నడుపుతున్నామని, సమస్యను పెద్దది చెయ్యకుండా సహకరించాలని తెలిపారు. అయితే ఇలాంటి సంఘటనలు చాలా రోజులుగా జరుగుతున్నా ఏ ఒక్కరూ బయటికి చెప్పక పోవడంతో ఈ విషయం బయటికి పొక్కలేదు. శనివారం పేషంట్ సహాయకురాలు వారికి జరిగిన అవమానంపై ఫిర్యాదు చేయడంతో ఈ విషయాలు బయటికి వచ్చాయి. ఇప్పుడిప్పుడే ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజల భావన మంచిగా మారుతున్న తరుణంలో ఇలాంటి డాక్టర్ల వల్ల మళ్లీ ప్రభుత్వాసుపత్రులు అంటే బయపడాల్సిన పరిస్థితి వచ్చే అవకాశం ఉంది. దీనిపై సంభందిత అధికారులు సదరు డాక్టర్ పై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు

విశాలాంధ్ర -సంబేపల్లి : గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని ప్రధానోపాధ్యాయులు మడితాటి నరసింహారెడ్డి అన్నారు. శనివారం ఉదయం సంబేపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల పోస్టర్ ను గ్రంథాలయ అధికారి రెడ్డి శేఖర్ తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవన వికాసానికి, సామాజిక పురోగతికి సోపానాలు గ్రంథాలయాలన్నారు. యువకులు, విద్యావంతులు, విద్యార్థులు అందుబాటులో ఉన్న గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల గణిత ఉపాధ్యాయులు దేవ ప్రసాద్ రెడ్డి, పీఎం భాషా, విజయ భాస్కర్, రవిశంకర్, ఉమాదేవి పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధి నల్లారి కుటుంబంతోనే సాధ్యం

విశాలాంధ్ర – పీలేరు : పీలేరు పీలేరు నియోజకవర్గ అభివృద్ధి నల్లారి కుటుంబంతోనే సాధ్యమని పీలేరు ముస్లిమ్స్ మైనార్టీ టిడిపి నాయకుడు నల్లారి రియాజ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ముఖ్యమంత్రిగా నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి హయాంలో పీలేరు నియోజకవర్గాన్ని దశాదిశాల అభివృద్ధి చేయడం జరిగిందని తెలిపారు. తర్వాత జరిగిన పరిస్థితుల ప్రభావాల వలన అధికారంలోకి వైసిపి ప్రభుత్వం వచ్చి రాష్ట్రం అతలాకుతలంగా ఏర్పడడమే కాకుండా రాష్ట్రాన్ని పూర్తిగా దివాలా తీసింది అని తెలిపారు ప్రస్తుతం జరిగిన ఎన్నికలలో పీలేరు నియోజకవర్గంలో కనివిని ఎరుగని రీతిలో నల్లారి కిషోర్ కుమార్ రెడ్డిని పీలేరు నియోజకవర్గ ప్రజలు ఆదరించి అత్యధిక మెజార్టీతో గెలిపించారని పేర్కొన్నారు నియోజకవర్గాన్ని పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో అభివృద్ధితో పాటు,సమ్మేళనం పరుగులు పెడుతుందని అన్నారు.

ఎమ్మెల్యే మాధవి రెడ్డికి ఘన స్వాగతం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవి ప్రభుత్వ విప్పుగా నియమించిన సందర్భంగా మొదటిసారి కడపకు విచ్చేసిన ఆమెకు నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు. శనివారం ఆలంకన్ పల్లె ఇర్కాన్ సర్కిల్లో గజమాలతో సత్కరించారు. కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. విప్ వెంట టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు, జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి ఉన్నారు.అనంతరం స్థానిక కార్యక్రమాలలో పాల్గొని పెద్ద దర్గాలో ఉరుసు ఉత్సవాల్లో భాగస్వాములయ్యారు. ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

చల్లా ఆధ్వర్యంలో అన్నదానం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: చల్లా శివరామయ్య ఆశయాలకు అనుగుణంగానే ప్రతి శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలుగుదేశం పార్టీ బీసీ నాయకులు, కృష్ణాలయం కమిటీ అధ్యక్షులు చల్లా రాజగోపాల్ పేర్కొన్నారు. స్థానిక అన్వర్ థియోటర్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చల్లా రాజగోపాల్ మాట్లాడుతూ తల్లిదండ్రుల ఆశలను, ఆశయాలను మా కుటుంబ సభ్యుల సహకారంతో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చల్లా రవి, సీతంపల్లె రమణ, ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల అదుపులో క్షుద్ర పూజలు నిర్వహించిన నాయకులు

విశాలాంధ్ర-మదనపల్లె: ఓ పురాతన ఆలయంలో క్షుద్రపూజలు నిర్వహించిన ఇద్దరు వైకాపా నాయకులు పోలీసులు అదుపులో ఉన్నారు. పోలీసు అదుపులో ఉన్న వారిలో ఒకరు మదనపల్లె చిన్నపిల్లల ఆస్పత్రి వైద్యుడు ఏ.వీ సుబ్బారెడ్డి కాగా, మరొకరు కదిరికి చెందిన వజ్ర భాస్కర్ రెడ్డి. బి.కొత్తకోట మండలంలోని అటవీప్రాంతంలో ఉన్న ఓ పురాతన దేవాలయం వద్ద గుప్త నిధులకోసం క్షుద్ర పూజలు నిర్వహించారని సమాచారంతో పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. ఈ విషయమై డిఎస్పీ సంప్రదించే ప్రయత్నం చేయగా ఆయన అందుబాటులోకి రాలేదు.

స్కూటర్ ఢీకొని వృద్ధుడికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర-మదనపల్లె : స్కూటర్ ఢీకొన్న ఘటనలో ఓ వృద్ధుడు తీవ్రంగా గాయపడ్డాడు. ఈ సంఘటన శనివారం మదనపల్లె మండలం లో జరిగింది. మదనపల్లె మండలం, కోళ్లబైలు రోడ్డు, నీరుగట్టువారిపల్లె సమీపంలో ఓ గుర్తు తెలియని బైకు వేగంగా వచ్చి రోడ్డు పక్కన నిలబడి ఉన్న వృద్ధుడు మోడెం పెద్దన్న (70)ని ఢీకొని వెళ్లిపోయింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ బాధితున్ని స్థానికులు మదనపల్లె జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు ప్రథమ చికిత్స అనంతరం పరిస్థితి విషమంగా ఉండడంతో తిరుపతి రుయాకు రెఫర్ చేశారు. ఘటనపై కేసు నమోదు చేసినట్లు సిఐ కళా వెంకటరమణ తెలిపారు.

శ్రీ సౌమ్యనాథ సేవ ట్రస్ట్ అన్నదానంకు విరాళం

విశాలాంధ్ర-నందలూరు: శ్రీ సౌమ్యనాథ సేవ ట్రస్ట్ అన్నదాన కార్యక్రమానికి రాజంపేటకు చెందిన యార్ల వెంకట చలపతి జ్ఞాపకార్థం భార్య జ్యోతి 51116/- విరాళంను ట్రస్టు సభ్యులకు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్టు నాయకులు మాట్లాడుతూ దాతల సహకారంతో శని, ఆదివారాలు రెండు రోజుల పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. నిత్యాన్న దాన పథకం ఏర్పాటు కోసం ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవా ట్రస్ట్ చైర్మన్ ఎద్దుల సుబ్బరాయుడు, కోశాధికారి చక్రాల రామసుబ్బన్న, సుబ్బరామయ్య, చక్రాల సాయినాథ్, వంశీకృష్ణ, పెంచలయ్య, వరదయ్య పాల్గొన్నారు.

108 సిబ్బంది సమస్య పరిష్కరించాలని వినతి

విశాలాంధ్ర - ఒంటిమిట్ట : 108 సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని శనివారం ఒంటిమిట్ట ఎంపీడీవో సోమశేఖర్ తాసిల్దార్ రమణమ్మకు ఈఎంటి నాగబాబు పైలట్ భాస్కర్ వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 108 సర్వీసును నేరుగా ప్రభుత్వమే నిర్వహించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తక్షణం స్పందించి సమస్య పరిష్కరించాలని కోరారు.

మండలంలో రక్షణలేని జామా మజిద్ భూమి

విశాలాంధ్ర-నందలూరు: నందలూరు మండలం నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో నాగిరెడ్డిపల్లె జామా మజీద్ కి చెందిన నాలుగు సెంట్లు జాగా సర్వేనెంబర్ 196 ఉన్నది, సదరు జాగా నాగిరెడ్డిపల్లె స్మశాన వాటికకు సంబంధించి గతంలో ప్రభుత్వ వారు మంజూరు చేసిన పట్టా పొంది ఉన్నది. ఇదే జాగాకు వెనుక భాగంలో సర్వేనెంబర్ 196 /2, బత్తల అరుణ డబ్లుపి నెం. 8816/2021, గౌరవ హైకోర్టులో కేసు జరుగుతున్నది, సదరు కేసుకు సంబంధించి రెవెన్యూ వారు గత మూడు పర్యాయాలు ఎటువంటి కౌంటర్ పిటిషన్ వెయ్యలేదు ఈ విషయంగా ఎమ్మార్వోని వివరణ అడగగా కౌంటర్ పిటిషన్ దాఖలు ఉన్నదని తీర్పు రావాల్సి ఉన్నదని తెలిపారు, అయితే నిన్న నాగిరెడ్డిపల్లి జామ మసీదు పెద్దలు మేడా విజయభాస్కర్ రెడ్డి గారిని కలవడం జరిగింది. ఈ సందర్భంగా మైనార్టీ పెద్దలు మాట్లాడుతూ మా స్మశాన వాటిక స్థలాన్ని హక్కు లేని వారందరూ రాకపోకలకు వినియోగించుకుంటున్నారని , ప్రైవేట్ గా ఎవరికివారు రోడ్లు వేసుకుని వెంచర్లు వేసుకుంటున్నారని, సదరు విషయం గతంలో మీ దృష్టికి తీసుకువస్తే మీరు న్యాయం చేస్తామని చెప్పారు. దయచేసి పెద్ద తరహాగా ఈ సమస్యకు పరిష్కారం కల్పించాలని విన్నవించుకున్నారు అందుకు సంబంధించిన దస్తావేజులను అర్జీతోపాటుగా జతపరిచామని తెలిపారు సానుకూలంగా స్పందించిన మేడా విజయభాస్కర్ రెడ్డి న్యాయం చేస్తామని రెవెన్యూ వారి ద్వారా సబ్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి సమస్యకు పరిష్కారం లభించేలా చేస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యులు కరీముల్లా ఖాన్ జామా మసీద్ కమిటీ షాకీర్ అహ్మద్ మాజీ ఏజీపీ షేక్ మైనార్టీ నాయకులు రఫీక్ అజీమ్ షబ్బీర్ మన్సూర్ అలీ ఖాన్ సోమిశెట్టి ప్రభాకర్ సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని స్థానిక రామేశ్వరం బాలబాలికల గ్రంథాలయం ఆధ్వర్యంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా శనివారం రోజున వసంతపేట మున్సిపల్ హైస్కూల్ నందు ప్రధానోపాధ్యాయురాలు డి.సుజాతమ్మ పర్యవేక్షణలో 6, 7వ తరగతి విద్యార్థులకు పద్యపఠనం, 8,9 తరగతుల విద్యార్థులకు మీకు నచ్చిన వన్యప్రాణి అంశంపై చిత్రలేఖణం, 10వ తరగతి విద్యార్థులకు వాతావరణ కాలుష్యం అనే అంశాలపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రచయిత జింకా సుబ్రమణ్యం, విశ్రాంత హెడ్మాష్టర్ రాజశేఖర రాజు మరియు విశ్రాంత తెలుగు పండితులు వెంకటేషులు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. 84మంది విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొన్నారు. విజేతలకు ఈ నెల 20వ తేదిన బహుమతులు ప్రధానం చేస్తామని గ్రంథాలయ రికార్డు అసిస్టెంట్ ఇబ్రహీం సాహెబ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డ్రాయింగ్ టీచర్ సుభాష్, టీచర్ రవిబాబు పాల్గొన్నారు.

అవార్డు అందుకుంటున్న అల్ షిఫా మహమ్మద్ రఫీ

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : జిల్లాలో మొట్టమొదటి మానసిక దివ్యాంగుల పునరావాస కేంద్రాన్ని 24 సంవత్సరాలు క్రిందట స్థాపించి కుల, మతాలకు అతీతంగా సేవ చేస్తున్న మహమ్మద్ రఫీ ని గుర్తించిన సోమరాజుల ఫౌండేషన్ వారు 12వ వార్షికోత్సవం సందర్భంగా భారత సేవా రత్న నేషనల్ బెస్ట్ సోషల్ సర్వీస్ అవార్డు 2024 ప్రకటించారు. శనివారం తెలుగుదేశం రాయచోటి పట్టణ నాయకులు మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి, కడప నగర మైనార్టీ అధ్యక్షులు పఠాన్ ఖాజా పీర్ చేతుల మీదుగా ఈ అవార్డును అల్ షిఫా వ్యవస్థాపకులు ఎస్. మహమ్మద్ రఫీ అందుకున్నారు. అనంతరం ఘనంగా సన్మానించారు.

నిరుపేదలకు సేవ చేయడమే లక్ష్యం

విశాలాంధ్ర - ఒంటిమిట్ట : నిరుపేదలకు సేవ చేయడమే లక్ష్యం అని నూరుల్లా ఇస్లాం ట్రస్టునిర్వాహకులు అబ్దుల్ మహాన్ పేర్కొన్నారు. ఒంటిమిట్ట మండలం మల్కాట్ పల్లె క్రాస్ వద్ద నూరుల్లా ఇస్లాం ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరుపేదలకు శనివారం పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూ ముస్లిం అనే తేడా లేకుండా నిరుపేదలకు సహాయ సహకారాలు అందిస్తున్నట్లు తెలిపారు.

ఏపీఎస్పీడీసీఎల్ సమావేశానికి
తప్పక హాజరుకండి: ఏఈ

విశాలాంధ్ర - చెన్నూరు : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన "పూర్జ వీర్" పథకాన్ని ఈఈఎస్ఎల్ వారి సౌజన్యంలో కడప నగరంలోని కడప డివిజన్ విద్యుత్ కార్యాలయం నందు నేడు అనగా 17 వ తేదీ ఆదివారం సాయంకాలం నాలుగు గంటలకు కడప నగరము మరియు వల్లూరు మండలం, చెన్నూరు మండలంలోని ప్రైవేట్ ఎలక్ట్రిషన్లకు ఈఈఎస్ఎల్ వారిచే సమావేశాన్ని ఏర్పాటు చేయడమైనదని తప్పక హాజరు కావాలని ఏఈ రామలింగారెడ్డి తెలిపారు. శనివారం విలేకరులతో ఏఈ మాట్లాడుతూ ముఖ్యంగా లైసెన్స్ పొందిన ఎలక్ట్రిషన్లు తప్పకుండా పాల్గొనాలని, ఈ సమావేశంలో నాణ్యమైన విద్యుత్ పరికరాలను ఉపయోగించి ప్రజలకు విద్యుత్ వినియోగాన్ని తగ్గించడం మరియు ప్రమాదాలను అరికట్టడం ఇతర అంశములపై సమావేశంలో వివరిస్తారని తెలిపారు. ఈ పథకం ద్వారా ప్రైవేట్ ఎలక్ట్రీషియన్లు అందరూ ఈ ప్రభుత్వ స్కీములో మీయొక్క పేర్లను నమోదు చేసుకొని కార్యక్రమాలు జరిపినచో మీకు ఆర్థిక చేయూత కూడా అవకాశం ఉంటుందన్నారు.

గ్రంథాలయ ఉద్యమకారులను స్మరించుకోవాలి

విశాలాంధ్ర-మదనపల్లె : గ్రంథాలయ ఉద్యమకారులను స్మరించుకోవడం మన బాధ్యత అని వక్తలు పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని సిటిఎం రోడ్ నందు గల ప్రధాన శాఖ గ్రంథాలయం నందు జరుగుతున్న 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా మూడో రోజు గ్రంథాలయ అధ్యయన పరిశోధకులు డాక్టర్ నారాయణ మూర్తి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనకు అనేక రకాల గ్రంథాలయాలు మండల స్థాయి నుంచి అంతర్జాతీయ స్థాయి వరకు ఉన్నాయన్నారు. కలకత్తాలో జాతీయ, అమెరికాలో విశ్వస్థాయి, దక్షిణ భారతదేశంలో కన్నా పెద్ద గ్రంథాలయం చెన్నైలో కలదన్నారు. ప్రభుత్వ పూర్వపు పాలిటెక్నిక్ కాలేజ్ గ్రంథాలయ అధికారి జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ తాను ఇదివరకే పిల్లలకు సభ్యత్వం కట్టానని, ఇక మీదట కూడా పేద పిల్లలుంటే సభ్యత్వం కడతానన్నారు. బి.టి.కళాశాలపూర్వపు కరస్పాండెంట్ మునిరత్నం మాట్లాడుతూ కేవలం గ్రంథాలయాల వల్లనే తాను ప్రిన్సిపాల్ స్థాయి వరకు వెళ్లానన్నారు. అధ్యక్షులుగా ప్రముఖ కథా నవలా రచయిత టి.ఎస్.ఏ కృష్ణమూర్తి కార్యక్రమాన్ని నడిపించారు. ఈ కార్యక్రమంలో గొల్లపూడి తిరుపతిరావు, లింగాల యుగంధరాచారి, విశ్రాంత ఉపాధ్యాయులు రెడ్డెప్ప, గ్రంథాలయ అధికారి వసంతకుమారి,విద్యార్థినీ, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జాతీయ మెగాలోక్ అదాలత్‌ను విజయవంతం చేయండి

విశాలాంధ్ర- మదనపల్లె : జాతీయ మెగాలోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలని మదనపల్లె ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జ్ వెంకటేశ్వర నాయక్ తెలిపారు. శనివారం స్థానిక పోలీసులు, న్యాయవాదులతో ఏడిజే కోర్టు ఆవరణలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ డిసెంబర్ 14న నిర్వహించ బోతున్న జాతీయ మెగా లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలని కోరారు. ఇందుకోసం పోలీసులు న్యాయవాదులు సమిష్టిగా సహకరించి రాజీ కాదగ్గ కేసులను అధిక సంఖ్యలో పరిష్కరించాలని న్యాయమూర్తి తెలిపారు.

కేంద్రప్రభుత్వ విధానాలపై 26న నిరసనను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-కడప రూరల్ : కేంద్రంలో బిజేపి సంకీర్ణ ప్రభుత్వం అయినా తమ విధానాల్లో మార్పు లేదని మోడీ ప్రభుత్వం రుజువుచేసుకుందిని ఎన్డీఎలో భాస్వామిగా ఉన్న తెలుగుదేశం, జనసేన ప్రభుత్వాలు రాష్ట్రంలో అదే విధానాలను అమలుచేస్తున్నాయని ఈ విధానాలకు వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా నవంబర్ 26న జరిగే నిరసన కార్యక్రమాన్ని జిల్లాలో జయప్రదం చేయాలని కోరారు.శనివారం స్థానిక ఏఐటియుసి కార్యాలయంలో సన్నాహక సమావేశం ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్. నాగసుబ్బారెడ్డి, సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాసులురెడ్డి, మనోహర్, రైతు సంఘం సిపిఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సుబ్బారెడ్డి, భాస్కర్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి దస్తగిరి రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం డిప్యూటీ జనరల్ సెక్రెటరీ మల్లికార్జున, ఏఐటీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కెసి.బాదుల్లా నగర కార్యదర్శి మద్దిలేటిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంపద సృష్టించే కార్మిక వర్గాన్ని, ప్రజలకు తిండిపెట్టే రైతాంగాన్ని విస్మరిస్తూనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్లుకు, పెట్టుబడిదారులకు అనుకూలంగా గత 10 ఏళ్ళలో రూ. 19.28 లక్షలకోట్లు రుణమాఫీ, పన్నురాయితీని ప్రోత్సాహాల పేరుతో దోచిపెట్టారని ఆరోపించారు.విశాఖస్టీల్ ప్లాంట్తో సహా భారీపరిశ్రమలు, గనులు, సముద్రతీరాన్ని కారుచౌకగా కార్పొరేట్లకు కట్టబెడుతూ ప్రభుత్వరంగ పరిశ్రమలన్నీ ప్రైవేటు వారికి అమ్ముతాం లేదా మూసివేస్తాం అనే విధానాన్ని బిజేపి అమలుచేస్తున్నదన్నారు. కార్మికులకు నెలకు ఇవ్వవల్సిన రూ.26 వేల కనీసవేతనాన్ని ఇవ్వడంలేదని, గత 10 సం౹౹ల నుంచి కనీస వేతనం ఏమాత్రం పెంచలేదని, కాని ప్రజలు కార్మికులపై నిత్యావసర వస్తువుల ధరలు రెట్టింపుగా పెరిగాయని సుప్రీంకోర్టు చెప్పినా స్కీంకార్మికులు అంగన్వాడీ, ఆశా, మధ్యాహ్నభోజన కార్మికులను 'కార్మికులుగా' గుర్తించడంలేదన్నారు. కాంట్రాక్ట్, ఔట్సోర్స్, ట్రైనీ, గౌరవవేతనం లాంటి పేర్లతో కార్మికులను అత్యంత దోపిడిచేస్తున్నారు. కడుపుమండి కార్మికులు తిరగబడకుండా పెట్టుబడిదారులకు అనుకూలంగా స్వాతంత్రకు ముందే కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను 4 లేబర్కోడ్లుగా కేంద్రం మార్చి బానిసలుగా పనిచేయించాలని కుట్రచేస్తున్నాయని లేబర్ కోడ్లను వెంటనే అమలుచేయాలని కేంద్రప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తున్నదన్నారు. పని ప్రాథమిక హక్కుగా ఉండాలనీ ప్రభుత్వ సంస్థలలో ఉన్న ఖాళీలను భర్తీ చేసి నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలని,ఉపాధిహామీ పనులను రోజుకు రూ.600 వేతనంతో 200 రోజులకు పెంచాలని పట్టణాలకు కూడా విస్తరించాలని, రైతుల ఉత్పత్తులకు ఉత్పత్తి ఖర్చు, కుటుంబ శ్రమ విలువకు మరో 50 శాతం కలిపి కనీస మద్దతు ధర నిర్ణయించాలని కౌలు రైతులకు గుర్తింపుకార్డులు, రుణ సౌకర్యం అమలు చేయాలని,భవననిర్మాణం, హమాలీ, ఆటో, రవాణా రంగం తదితర అసంఘటిత కార్మికులకు సమగ్ర సామాజిక సంక్షేమం అమలు చేయాలని కోరారు.

రైతాంగాన్ని విస్మరిస్తున్న ప్రభుత్వం:మాజీ ఎమ్మెల్యే సుధీర్రెడ్డి

విశాలాంధ్ర-యర్రగుంట్ల : తమ ప్రభుత్వం ఏర్పాటు కాగానే రైతాంగానికి ఇతోధికంగా మేలు చేస్తామని హామీ ఇచ్చిన ఎన్డీఏ కూటమి నేతలు అధికారంలోకి రాగానే కర్షకులను విస్మరించడం ఎంతవరకు సబబని మాజీ ఎమ్మెల్యే డా.సుధీర్రెడ్డి విమర్శించారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రైతులకు పెట్టుబడి సాయం కింద రూ.20వేలు ఇస్తామని ప్రకటించి ఒక్క రూపాయి కూడా ఇవ్వకపోవడం ఏమిటని ప్రశ్నించారు. పంటల బీమాకు సంబందించి గత వైసీపీ ప్రభుత్వ హయాంలో పంటల బీమాకు సంబందించి రైతులకు ఉచిత ప్రయోజనం చేకూరిందని ఆయన గురుచేశారు. సంపద సృష్టించడం ద్వారా రూ.లక్షల్లో ప్రభుత్వానికి ఆదాయం వస్తుందని తద్వారా వ్యవసాయ రంగానికి మేలు చేస్తామని చెప్పిన నాయకులు అధికారంలోకి వచ్చి ఆరు మాసాలు గడుస్తున్నా రైతులకు చేసింది శూన్యమన్నారు. ఈ సమావేశంలో మండల పరిషత్ ఉపాధ్యక్షులు మల్లు మోహన్రెడ్డి,కౌన్సిలర్ ఎరికల్రెడ్డి, మాజీ ఎంపీటీసీ గడికోట రశీద్తో పాటు ఎస్.నాగార్జునరెడ్డి, జయరామకృష్ణారెడ్డి, ఎల్లారెడ్డి, రమణారెడ్డి, మల్లేశ్వర్రెడ్డి, చెన్నారెడ్డి, సిద్దారెడ్డి, సాంబశివారెడ్డి, మోపూరి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

"ఆత్మలో పరమాత్మను ప్రతిష్ఠించిన మానవీయ కవి వేమన"

తమిళనాడు రాజ్ భవన్ సదస్సులో ఆచార్య ఎన్.ఈశ్వర రెడ్డి

విశాలాంధ్ర-కడప వైవీయూ : ఆత్మలో పరమాత్మను ప్రతిష్ఠించిన అచ్చమైన మానవీయ కవి వేమన అని, రాయిరప్పల్లో దైవం లేదని చెప్పిన అత్యాధునిక కవి వేమన అని యోగి వేమన విశ్వవిద్యాలయ ఆచార్యులు ఎన్.ఈశ్వర రెడ్డి అన్నారు. తమిళనాడు రాజ్ భవన్లో యోగ కవులైన తిరువళ్లువర్ - కబీర్ దాస్ - యోగి వేమనలపై జరిగిన బహుభాషల అంతర్జాతీయ సదస్సులో ఆయన ప్రసంగించారు. "వేమన దృక్పథంలో దైవం" అనే అంశంపై మాట్లాడుతూ రాళ్ళలో దేవుడు లేడని,పట్టు వస్త్రాలను దేవుడు అడగలేదని, గుళ్ళు గోపురాలు కట్టించమని దేవుడు కోరలేదని చెప్పిన వేమన తాత్వికత మతాలకు అతీతమైందని పేర్కొన్నారు. దైవత్వం విశ్వమంతా వ్యాపించి ఉందని, ప్రతి హృదయంలో కొలువై ఉన్న శివుణ్ణి చూడడం చేతకాక విగ్రహాల వైపు పరుగులు తీయడాన్ని వేమన ఖండించిన విధానం శాస్త్రీయ జ్ఞానానికి సంబంధిన అంశంగా విశద పరిచారు.రాయికి పూజ చేస్తే ముక్తి లభించేది నిజమే అయితే నేను కొండకే పూజచేస్తానని చెప్పిన కబీర్ దాస్ భావజాలానికి వేమన దృక్పథం సారూప్యత కలిగి ఉందని ఉదాహరణలతో వివరించారు. ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తమిళనాడు గవర్నర్ ఆర్.ఎన్ రవి, రాజస్థాన్ కేంద్రీయ విశ్వవిద్యాలయ ఆచార్యులు, సదస్సు సంచాలకులు ఎన్.లక్ష్మి అయ్యర్, ప్రముఖ ద్విభాషా కవి వానవిల్ కె రవి తదితరులు హాజరయ్యారు. డా అంబేద్కర్ విశ్వవిద్యాలయ ఆచార్యులు ఎల్.వి కృష్ణా రెడ్డి, ద్రావిడ విశ్వవిద్యాలయ ఆచార్యులు ఎం. హరికృష్ణ తదితరులు పత్ర సమర్పణ చేశారు.

ప్రభుత్వ కార్యాలయాలను తరలిస్తే తస్మాత్ జాగ్రత్త: తులసిరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లి:రాయలసీమలోని ప్రభుత్వ కార్యాలయాలను తరలించవద్దని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోందని అలా వినుకోని పరిస్థితులల్లో సీమ పొలిమేరల నుండి కూటమి పార్టీలను ప్రజలు తరిమి కొడతారు.తస్మాత్..! జాగ్రత్త అంటూ మాజీ రాజ్యసభ సభ్యులు తులసిరెడ్డి హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్య మంత్రి చంద్రబాబు 5 నెలల పాలనలో కూటమి పాలనలో రాయలసీమకు10 అన్యాయాలు,మోసాలు, ద్రోహాలు జరిగాయన్నారు. సూక్ష్మ,చిన్న,మధ్య తరహా పరిశ్రమల సాంకేతిక శిక్షణా కేంద్రం తరలింపు.2023 డిసెంబర్ 4న కేంద్ర ప్రభుత్వంరూ. 250 కోట్లతో కడప జిల్లాలో,కొప్పర్తి పారిశ్రామిక వాడతో సాంకేతిక శిక్షణా కేంద్రాన్ని మంజూరు చేసింది. చంద్ర బాబు ప్రభుత్వం 2024 సెప్టెంబర్ 24న ఈ కేంద్రాన్ని జీవో 56 ద్వారా అమరావతికి తరలించిందన్నారు. కడప జిల్లాలోని పులివెందుల ప్రభుత్వ వైద్య కళాశాలకు నేషనల్ మెడికల్ కమీషన్ 2024 ఆగష్టు 16 న 50 సీట్లు మంజూరు చేసిందని, ఈ సీట్లు వద్దని 2024 సెప్టెంబర్ 10 న చంద్ర బాబు ప్రభుత్వం కేంద్రానికి లేఖ వ్రాసింది.దీనితో వచ్చిన 50 సీట్లు కొల్పొయామన్నారు. .విభజన చట్టం లో షెడ్యూల్ 13 ప్రకారం కడప జిల్లాలో సెయిల్ ఆధ్వర్యం లో ఉక్కు కర్మాగారం నిర్మించాలని, అయితే ప్రస్తుతం దీని ఊసే లేదన్నారు. విభజన చట్టంలో సేక్షన్ 46 ప్రకారం రాయల సీమకు బుందేల్ ఖండ్ తరహా ప్రత్యేక అభివృద్ధి అమలు చేయాలి.ప్రస్తుతం కర్నూల్ లో వున్న లోకాయుక్త కార్యాలయాన్ని అమరావతికి తరలించాలని ప్రయత్నం ప్రస్తుతం కర్నూల్ వున్న సీబీఐ కోర్టును అమరావతికి తరలించాలని ప్రయత్నం,ప్రస్తుతం కర్నూల్లో వున్న వక్ఫ్ ట్రిబ్యునల్ కార్యాలయాన్ని అమరావతికి తరలించాలని ప్రయత్నం..కృష్ణా నదీ యాజమాన్య బోర్డు కార్యాలయాన్ని రాయలసీమ లో కాకుండా విజయవాడ లో పెట్టాలని ప్రయత్నం సరైంది కాదన్నారు.

ఎస్పీఎఫ్ జాతీయ కోఆర్డినేటరుగా కిశోర్

విశాలాంధ్ర-పులివెందుల: స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోర్స్ జాతీయ కో ఆర్డినేటరుగా కిశోర్ నియమితులయ్యారు. ఇది వరక ఎస్పీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న కిశోర్ను ఆ సంస్థ జాతీయ స్థాయికి ఎంపిక చేసింది.వైఎస్సార్ జిల్లా పులివెందుల నియోజకవర్గం తొండూరుకు చెందిన పైడిపల్లి కిశోర్ జాతీయస్థాయి పదవికి ఎంపిక కావడం పట్ల స్నేహితులు, బంధువులు, ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికులు హర్సం వ్యక్తంచేశారు. ఈ సం దర్భంగా కిశోర్ మాట్లాడుతూ తనను జాతీయ స్థాయి పదవికి ఎంపికచేయడం పట్ల బాధ్యత మరింత పెరిగిందన్నారు. ప్రజా సమస్యలు ముఖ్యంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్క రించేందుకు కృషి చేస్తానన్నారు. నాకు అవకాశ: ఇచ్చిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాని కిశోర్ వెల్లడించారు.

దోమలను నివారిద్దాం.. అంటువ్యాధులను అరికడదాం

జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ కె. నాగరాజు

విశాలాంధ్ర-కడప : ప్రజల ఆరోగ్యంపై వివిధ రకాలైన క్రిమి కీటకాలు దాడిచేసి అనారోగ్యంపాలు చేస్తూఉంటాయి.. అందులో కీటక జనితవ్యాధులైన డెంగీ మలేరియా మొదలైనవి ప్రధామైనవి. ఈ వ్యాధులకారణంగా తరచూ మరణాలు కూడా సంభవిస్తూ ఉంటాయి. ఈ వ్యాధులను వ్యాపింపచేయడంలో దోమలు ప్రధాన పాత్ర పోషిస్తూఉంటాయాయి. అందువల్ల ఈ దోమలను వివిధదశల్లో నియంత్రిచడం కోసం ప్రభుత్వం వివిధ పద్దతులను అవలంబిస్తూ ఉంటుంది. అందులో నిల్వవున్న నీటికుంటలలో పెరిగే దోమలార్వాలను నిర్మూలించడం ద్వారా దోమలయొక్క పెరుగుదలను అరికట్టవచ్చు. ఈ విధానంలో క్రిమిసంహారక మందులను ఉపయోగించకుండా దోమలార్వాలను భుజించి జీవించే గంబూషియా చేపలను నిల్వవున్న నీటికుంటలలో వదలడం ద్వారా జీవనియంత్రణ పద్దతిలో నిర్మూలించవచ్చు . ఈ దోమలార్వా జీవనియంత్రణ పద్దతిలో భాగంగా ఈరోజు జిల్లా వైద్య శాఖాధికారి డాక్టర్ కె. నాగరాజు, జిల్లా మలేరియా అధికారి పి . మనోరమ సంయుక్తంగా చింతకొమ్మదిన్నె గ్రామ మొదలులోగల నీటికుంటను పరిశీలించి అందులో గంబూషియా చేపలను వదలడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి మాట్లాడుతూ దోమ లార్వాలను నియంత్రించడానికి ఈ జీవ నియంత్రణ విధానం సురక్షితమైనదని ప్రజలు వ్యాధులపట్ల వాటి వ్యాప్తిపట్ల అవగాహన ఏర్పరచుకొని అనారోగ్యానికి దూరంగా ఆరోగ్య జీవనానికి దగ్గరగా జీవించాలని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యుడు డాక్టర్ రాఘవేంద్ర. జిల్లా సహాయ మలేరియా అధికారి జి. వెంకటరెడ్డి, మలేరియా సబ్ యూనిట్ అధికారి, మురళీధర్ మరియు స్థానిక ఆరోగ్య సిబ్బంది, ఆశాలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
అక్షరాక్షరం అభ్యుదయం
విలేకరులు కావలెను
విశాలాంధ్ర తెలుగు జాతీయ దినపత్రికలో కడప, అన్నమయ్య జిల్లాల్లో
దిగువ తెలిపిన మండలాల్లో పనిచేయుటకు స్థానికంగా ఉన్న అభ్యర్థులు కావలెను.
ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులై, తెలుగుభాషపై పరిజ్ఞానం ఉండాలి.
పనిచేయవలసిన మండలాలు :
కడపజిల్లా: కడప సిటి, సి.కె. దిన్నె, వి.ఎన్.పల్లి, చక్రాయపేట, పెద్దముడియం, రాజుపాలెం, చాపాడు, పెండ్లిమర్రి, కలసపాడు , ఖాజీపేట, గోపవరం
అన్నమయ్యజిల్లా: రాయచోటి రూరల్, నందలూరు, పెనగలూరు, పుల్లంపేట, ఓబులవారిపల్లె, చిట్వేల్, రైల్వేకోడూరు రూరల్, చిన్నమండ్యం, బి.కొత్తకోట, కలకడ, కె.వి.పల్లి, కలికిరి, పిటియం, వాల్మీకిపురం, తంబళ్లపల్లి, కురబలకోట, మొలకలచెరువు, మదనపల్లి రూరల్, నిమ్మనపల్లి.
గమనిక: ఆయా మండలాల్లో స్థానికులై ఉండాలి
సంప్రదించవలసిన నెంబరు: 9985589444